మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★


నిబద్ధత కలిగిన మిలిటెంట్ నాయకుడిని కోల్పోవడం బాధాకరం

ఫాసిస్టు వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేయాలి

అట్టహాసంగా ప్రజాపాలన... ప్రజావిజయోత్సవాల ముగింపు వేడుకలు


లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 12 | ఆదివారం | 08-12-2024 | ఖమ్మం    Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**    పేజీలు: 12+8 | వెల రూ. 5.00






## ఫ్లోరైడ్ బాధిత నల్లగొండకు

# స్వరాష్ట్రంలోనూ కలగని విముక్తి

ఉమ్మడి రాష్ట్రంలో... కెసిఆర్ పాలనలోనూ జిల్లాకు తీరని అన్యాయం

మూసీని ప్రక్షాళన చేసి తీరుతాం

సంక్రాంతి తరువాత రైతు భరోసా

గెలిస్తే ఉప్పొంగడం... ఓడిపోతే ఫాం హౌస్‌లో పడుకోవడం....

నల్లగొండ బహిరంగ సభలో సిఎం రేవంత్‌రెడ్డి



నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ ప్రాజెక్ట్‌లోని రెండవ విద్యుత్ ప్లాంట్ జాతికి అంకితం

బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి



ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి

నల్లగొండ ప్రజలకు గోదావరి జలాలను అందించేందుకు మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం.. ప్రక్షాళనకు ఎవరైనా అడ్డుపడితే వారి సంగతి నల్లగొండ జిల్లా ప్రజలు చూసుకోవాలి. మూసీ ప్రక్షాళన చేసి నల్లగొండకు విముక్తి కలిగించే బాధ్యత తనదే అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. జిల్లాలో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఎస్‌ఎల్‌బిసిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రారంభించి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. సంవత్సరం క్రితం డిసెంబర్ 7,2023 న హైదరాబాద్ లోని ఎల్‌బి స్టేడియంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందన్నారు. చరిత్రలో 2 జూన్,2014కు ఎంత ప్రాధాన్యత ఉందో డిసెంబర్ 7,2023కు, డిసెంబర్ 7, 2024 కు అంతే ప్రాధాన్యత ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఫ్లోరైడ్ మహమ్మారితో బాధ పడిన నల్లగొండ జిల్లాకు స్వరాష్ట్రంలో కూడా విముక్తి కలగలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో వెనుకబడినట్లుగానే కెసిఆర్ పాలనలో కూడా నల్లగొండ అన్యాయానికి గురైందని గుర్తుచేశారు. ఫ్లోరైడ్ విముక్తి కోసం ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభిస్తే కెసిఆర్ దానిని నిర్లక్ష్యం


తరువాయి 2లో




## చెరువులోకి దూసుకెళ్లిన కారు

### ఐదుగురు యువకులు దుర్మరణం

### యాదాద్రి జిల్లాలో ఘటన

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి

యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలోని శివారు గ్రామం జలాల్పురంలో చెరువు కట్ట వద్ద కారు ఘోర రోడ్డు ప్రమాదానికి గురై అదుపు తప్పి చెరువులో పడి ఐదుగురు దుర్మరణం పాలైన ఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై


తరువాయి 2లో


## మహబూబ్‌నగర్‌లో భూకంపం

### రిక్టర్ స్కేల్‌పై 3.0 తీవ్రత

**మహబూబ్‌నగర్ :** రాష్ట్రంలో మరోసారి భూమి కంపించింది. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండల పరిధిలోని దాసరిపల్లి కేంద్రంగా పలుచోట్ల భూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.0 తీవ్రత నమోదైంది. భూమి లోపల సుమారు 10 కిలోమీటర్ల లోతున భూకంపం వచ్చినట్లుగా నేషనల్ ఫర్ సిస్మోలజీ అధికారులు వెల్లడించారు. దాసరిపల్లి గ్రామ సమీపంలోని ఓ మామిడి తోట దగ్గర ఏర్పాటు చేసి రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రతను పరీక్షించారు. ఒక్కసారిగా భూకంపం అని తెలియడంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మూడు రోజుల


తరువాయి 2లో





# తప్పిన పదవీ గండం

## దక్షిణ కొరియా అధ్యక్షుడిపై వీగిన అభిశంసన తీర్మానం





**సియోల్:** పదవీ గండం నుంచి దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ బైయటపడ్డారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు ఆయనపై పెట్టిన అభిశంసన తీర్మానం వీగిపోయింది. అధికార పార్టీకి చెందిన సభ్యులు ఓటింగ్‌ను బహిష్కరించి, అధ్యక్షుడి పదవిని కాపాడారు. అభిశంసన తీర్మానంపై ఓటింగ్‌కు తగినంత మంది సభ్యులు లేని కారణంగా, అది వీగిపోయిందని స్పీకర్ ఊ వాన్‌షిక్ ప్రకటించారు. విపక్షాల నుంచి తీవ్రమైన ఒత్తిళ్లు ఒకవైపు, మెజారిటీ లేకపోవడం మరోవైపు వేధిస్తున్న తరణంలో యాన్ సుక్ హఠాత్తుగా ఎమర్జెన్సీ విధించడం పట్ల తీవ్ర స్థాయిలో విపర్శలు వెల్లువెత్తాయి. అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ప్రతిపక్ష పార్టీలు ఆయనపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ తీర్మానం ఆమోదం పొందాలంటే సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. దక్షిణ కొరియా పార్లమెంటు నేషనల్ అసెంబ్లీలో ఉన్న మొత్తం 300 మంది సభ్యుల్లో కనీసం 200 మంది అనుకూలంగా ఓటు వేస్తేనే తీర్మానం ఆమోదం పొందుతుంది. ప్రతిపక్ష పార్టీలకు మొత్తం 192 సీట్లు ఉన్నాయి. అధికార పక్షానికి చెందిన ముగ్గురు సభ్యులు కూడా ఓటింగ్‌లో పాల్గొన్నారు. అయినప్పటికీ, కనీస సంఖ్య లేకపోవడంతో, ఈ తీర్మానం వీగిపోయిందని స్పీకర్ పేర్కొన్నారు.




**యూన్ బహిరంగ క్షమాపణ**

'ఎమర్జెన్సీ మార్షల్ లా' యూన్ సుక్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పారు. ఇలాంటి పొరపాటు ఎప్పుడూ చేయబోనని తెలిపారు. 'ఎమర్జెన్సీ మార్షల్ లా' ప్రకటనతో యూన్ సుక్ యోల్‌కు పదవీ గండం ఏర్పడింది. ఆయనపై విపక్షాలు తీసుకొచ్చిన అభిశంసన తీర్మానంపై పార్లమెంట్‌లో ఓటింగ్ జరగడానికి ముందు యూన్ ఓ టెలివిజన్ ఛానల్‌లో మాట్లాడుతూ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ తెలిపారు. ఇంకోసారి ఇలాంటి తప్పు చేయనని వెల్లడించారు. 'ఆ ప్రకటన కోసం నా రాజకీయ, చట్టపరమైన బాధ్యతను తప్పించుకోలేను. మార్షల్ లా కారణంగా ప్రజలను ఆందోళనకు, తీవ్ర అసౌకర్యానికి గురిచేసినందుకు క్షమాపణలు తెలియజేస్తున్నా. ఇంకోసారి ఎమర్జెన్సీ విధించే ప్రయత్నం చేయబోనని హామీ ఇస్తున్నా' అని యూన్ వెల్లడించారు. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ యూన్ సుక్ యోల్ ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో పార్లమెంట్‌లో ఓటింగ్ పెట్టి అత్యవసర స్థితికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించారు. గంటల వ్యవధిలోనే ఎమర్జెన్సీ ఎత్తివేశారు. తన ప్రకటనను విరమించుకున్నట్లు అధ్యక్షుడు తెలిపారు. ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా ఆయనకు వ్యతిరేకత ఎదురైంది. అధ్యక్షుడు పదవి నుంచి దిగిపోవాలని పట్టుబట్టిన విపక్షాలు పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానం తీసుకొచ్చాయి. అటు సొంత పార్టీ నుంచి కూడా ఆయనకు మద్దతు కరవైంది.

## గాజాపై ఇజ్రాయెల్ దాడి: 29 మంది మృతి



**ఇంటర్నెట్ డెస్క్:** గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆగడం లేదు. తాజాగా ఉత్తర గాజాలోని అద్వాన్ ఆస్పత్రి పరిసరాల్లో ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో నలుగురు వైద్య సిబ్బంది సహా 29 మంది పాలస్తీనా వాసులు మతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద చిక్కుకొని చాలామంది గాయపడ్డారని తెలిపారు. ఇజ్రాయెల్ దాడులతో సుమారు లక్షమంది పలస్తీనియన్లు సరైన ఆహారం, వైద్య సదుపాయాలు లేక అలమటిస్తున్నారని పలస్తీనియన్ సివిల్ ఎమర్జెన్సీ సర్వీసెస్ పేర్కొంది. గాజాలోని ఆసుపత్రిలో వైద్య సామగ్రి, మానవ వనరుల కొరత అధికంగా ఉందని ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 44,600 మంది పలస్తీనియన్లు మరణించారని, అందులో మహిళలు, పిల్లలు అధికంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఓ వైపు ఒప్పందం దిశగా అడుగులు పడుతున్నా... దాడులు మాత్రం తగ్గకపోవడం ఆందోళనకరంగా మారింది.

## మస్క్‌తో ఇజ్రాయెల్ అధ్యక్షుడి మంతనాలు

**వాషింగ్టన్:** ఇజ్రాయెల్ హమాస్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియా మండుతోంది. మిలిటెంట్ చెరలోని తమ బందీలను విడిపించేందుకు టెల్‌అవీవ్ తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అందులోభాగంగా ట్రంప్ కార్యవర్గంలో 'డోజ్' శాఖ బాధ్యతలు చేపట్టనున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ ఫోన్‌లో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వార్తాపత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. ఈ వారం ప్రారంభంలో మస్క్‌కు ఐజాక్ ఫోన్ చేశారు. హమాస్ చెరలోని తమ బందీల విడుదలపై చర్చల పునరుద్ధరణ గురించి ఇద్దరు నేతలు చర్చించుకున్నట్లు ఇజ్రాయెల్ అధికార వర్గాలు తెలిపాయి. బందీలుగా ఉన్న కుటుంబసభ్యుల అభ్యర్థన మేరకే ఐజాక్ మస్క్‌తో ముచ్చటించినట్లు వెల్లడించాయి. అన్ని పక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చేలా సంధిని ముందుకుతీసుకెళ్లాలని ఆయన కోరినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ సయూద్ ఇరవాని, మస్క్ భేటీ అయినట్లు ఇటీవల న్యూయార్క్‌టైమ్స్ కథనాన్ని ప్రచురించింది. ఇరాన్ అమెరికా మధ్య ఉద్రిక్తతల గురించి వీరి మధ్య చర్చ జరిగినట్లు ప్రచారం జరిగింది. ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలు తొలగించాలని, టెహ్రాన్‌తో వ్యాపారం చేయాలని అమీర్ మస్క్‌ను కోరినట్లు పేర్కొంది. ఈ భేటీ గురించి అటు మస్క్ కానీ, ఇటు టెహ్రాన్ రాయబారి గానీ ధ్రువీకరించలేదు. మరోవైపు మిలిటెంట్ల చెరలోని బందీలను త్వరగా విడుదల చేయించాలనే ఆలోచనలో డొనాల్డ్ ట్రంప్ ఉన్నారు. తాను అధికార బాధ్యతలు చేపట్టేలోపు వారిని విడుదల చేయకపోతే నరకం చూపిస్తానని హమాస్‌కు హెచ్చరికలు జారీ చేశారు. గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో 1,200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని ఆ సంస్థ బంధించి గాజా తీసుకెళ్లింది. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదలయ్యారు. తర్వాత జరిగిన కొన్ని ఘటనల్లో మరికొందరు మతిచెందగా... ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది.



## కీలక ప్రాంతాల పరిరక్షణకు సిద్ధమవుతున్న సిరియన్ దళాలు



**బీరూట్:** దక్షిణ సిరియాలోని చాలా ప్రాంతాల నుండి సిరియా ప్రభుత్వం తన సైన్యాన్ని ఉపసంహరించుకుంది. రెండు ప్రావిన్షియల్ రాజధానులతో సహా దేశంలోని మరిన్ని ప్రాంతాలను ప్రతిపక్ష యోధుల నియంత్రణలో ఉంచినట్లు మిలిటరీ, ప్రతిపక్ష వార్ మానిటర్ తెలిపారు. తిరుగుబాటుదారులు దాని పొలిమేరలకు చేరుకున్నందున, సిరియాలోని మూడవ అతిపెద్ద కేంద్రమైన హోమ్ నగరాన్ని రక్షించడానికి సిరియా సైన్యం పెద్ద సంఖ్యలో ఉపదళాలలను పంపింది. కాగా, దారా, స్వీడా ప్రావీన్స్‌లలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దేశ వ్యాప్తంగా సైన్యానికి, తిరుగుబాటు దళాలకు మధ్య ఆధిపత్య పోరాటం కొనసాగుతున్న నేపథ్యంలో సిరియన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా, దేశంలోని అత్యంత కీలకమైన ప్రాంతాలలో బలగాలను మోహరింప చేస్తున్నది. ఈ క్రమంలోనే దక్షిణ భూభాగం నుంచి దళాలను ఈ ప్రాంతాలకు పిలిపిస్తున్నది. సిరియాకు మొదటి నుంచి రష్యా మద్దతు ఉంది. అయితే, ప్రస్తుతం ఉక్రేన్‌పై యుద్ధంలో రష్యా మునిగితేలుతున్న తరుణంలో, తిరుగబాటుదారులు క్రమంగా బలాన్ని పుంజుకుంటున్నారు. సైన్యానికి సవాళ్లు విసురుతున్న తిరుగుబాటు దళాలను నిలువరించడానికి సిరియన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అయితే, లెబనాన్‌లోని అత్యంత శక్తివంతమైన హిజ్బొల్లాకు ఒకానొక సమయంలో సిరియా వేలాది మంది యోధులను పంపింది. ఈ కారణంగా కూడా సిరియన్ సైన్యం బలహీనపడింది. ఈ పరిస్థితుల్లో, ఉన్న సైన్యాన్ని కీలక ప్రాంతాల్లో మోహరింప చేస్తున్నది.

## ఏడాది ప్రజాపాలన ఎంతో సంతృప్తినిచ్చింది: సిఎం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఏడాది ప్రజాపాలన తనను ఎంతో సంతృప్తినిచ్చిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. సమస్త ప్రజల ఆకాంక్షలను సంపూర్ణంగా నెరవేర్చడమే తన సంప్రాప్తి అని తెలిపారు. శనివారంతో ఏడాది పాలన పూర్తి చేసుకుని, రెండవ ఏడాదిలో అడుగుపెడుతున్న సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. పోరాటాలను, ఉద్యమాలను, త్యాగాలను, ఆత్మబలిదానాలను, ఆకాంక్షలను, ఆశయాలను ఇవన్నింటినీ కలిపి రాసిన వీలునామాను 2023,డిసెంబర్ 7న 'తెలంగాణ' నా చేతిలో పెట్టిందని గుర్తు చేసుకున్నారు. ''తన వారసత్వాన్ని సగర్వంగా.. సమున్నతంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను ప్రజలు తనకు అప్పగించారన్నారు. ఆక్షణం నుండి, జన సేవకుడిగా..ప్రజా సంక్షేమ శ్రామికునిగా.. మదిలో, విధిలో.. నిర్ణయాల జడిలో.. సకల జన హితమే తన పరమావధిగా.. జాతి ఆత్మగౌరవమే ప్రాధాన్యతగా.. సహచరుల సహకారంతో, జనహితుల ప్రోత్సాహంతో,విమర్శలను సహిస్తూ.. విద్వేషాలను ఎదురిస్తూ .. స్వేచ్ఛకు రెక్కలు తొడిగి.. ప్రజాస్వామ్యానికి రెడ్ కార్పెట్ పరిచి,అవనిపై అగ్ర భాగాన తెలంగాణను నిలిపేందుకు, గొప్ప లక్ష్యాల వైపు నడుస్తూ. నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ...నిరంతరం జ్వలించే.ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా. విరామం ఎరుగక... విశ్రాంతి కోరక. ముందుకు సాగిపోతున్నా''ను అని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## స్వరాష్ట్రంలోనూ కలగని విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

చేశారని, కానీ ప్రస్తుత ప్రజాపాలనలో నల్లగొండ జిల్లాకు అవసరమైన నిధులు కేటాయించి పెండింగ్ పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించడంలో జిల్లా ముందు వరుసలో ఉందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవి త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ భువనగిరి ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తే మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి త్యాగం చేసింది కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన అమర వీరుడు శ్రీకాంత్ చారి నల్లగొండ జిల్లా కావడం గర్వకారణమన్నారు. నాడు నిజాంలను తరిమికొట్టిన సాయుధ రైతాంగ పోరాటానికి నల్గొండ జిల్లా నాయకత్వం వహించిందని రజాకారులకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తరిమికొట్టినచ రిత్ర జిల్లాకు ఉందని అన్నారు. నల్లగొండ జిల్లా అంటే ఎంతో మంచిదని అదే స్థాయిలో అన్యాయం జరిగితే కూడా ఎదురుతిరిగి అన్యాయం చేసేవారిని బండకు కొట్టే చైతన్యమైన జిల్లా అని గుర్తుచేశారు. నాడు చేసిన సాయుధ పోరాటంలో ధర్మభిక్షం, రావినారాయణరెడ్డి, భీంరెడ్డి నర్సింహారెడ్డి ఈ జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహించి ఎర్రజెండాల పోరాటంలో ముందుందని అనారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే జిల్లా బాగు పడుతుందని ఆశిస్తే ఫ్లోరైడ్ శాశ్వత పరిష్కారం కోసం ఎస్.ఎల్.బి.సి, ఉదయ సముద్రం ప్రాజెక్టులు పూర్తి చేయాలని ప్రజలు అనేక పోరాటాలు చేసినప్పటికి కెసిఆర్ పదేళ్ళ పాలనలో పూర్తి చేయలేక పోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం 44 కిలోమీటర్ల సొరంగ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా జిల్లాలో పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, చిన్న ప్రాజెక్టు నుంచి పెద్ద ప్రాజెక్టు వరకు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయడం కోసం నిధులు గ్రీన్ చానెల్ లో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు వరి వేస్తే ఉరి అనే మాట కేసిఆర్ చెప్పారని కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు 8,500 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇచ్చి వరి కొనుగోలు చేశామని అన్నారు. 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

**ఫాం హౌజ్‌కే పరిమితమైతే ఎలా..?**

ప్రధాన ప్రతిపక్ష నేతగా కెసిఆర్ తన అనుభవాన్ని ప్రజల కోసం అందించాల్సిన సమయంలో ఓటమి జీర్ణించుకోలేక ఫాం హౌజ్‌కే పరిమితమవడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో జానా రెడ్డి, కెసిఆర్ తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన ఐదుగురు ఎమ్మెల్యేలతోనే భట్టి విక్రమార్క ప్రభుత్వంపై పోరాటం చేయడమే కాకుండా సలహాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటికైనా కెసిఆర్ అసెంబ్లీకి రావాలని వారి అనుభవాలను తెలంగాణ ప్రజల కోసం వినియోగించాలని కోరారు. ప్రతిపక్ష హోదాలో తమ అనుభవాలను పక్కనపెట్టి ఒక గాలి బ్యాచ్‌ను తయారు చేసి ఊరిమీదకు వదలడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కోసం చేపడుతున్న ఫ్యాక్టరీ, పరిశ్రమలు, ఆర్.ఆర్.ఆర్, ఫ్యూచర్ సిటి, మెడికల్ కాలేజీ, ఫాక్స్ కాన్ కంపెనీ వంటి ప్రతి అంశానికి ప్రతి పక్ష నాయకులు అడ్డు పడుతున్నారని నీళ్ళు, ఉద్యోగాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఈ గాలి బ్యాచ్ పరీక్షలు పెట్టవద్దు ఉద్యోగాలు ఇవ్వ వద్దు అనే రీతిలో ఉంటే ఎలా అని ప్రశ్నించారు. శ్రీకాంత చారి అమరత్వం నాలుగుకోట్ల ప్రజల బాగు కోసమే తప్ప కేసీఆర్ కుటుంబంలో నలుగురు ఉద్యోగాల కోసం కాదనే విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు.

**55వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చాం...**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ ప్రభుత్వం కూడా సంవత్సర కాలంలో 55 వేల 143 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర లేదని యువతకు పెద్ద ఎత్తున మొదటి సంవత్సరంలోనేఉద్యోగాలు ఇచ్చిన ఘనత ప్రజా పాలనకే దక్కిందని అన్నారు. నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ఏ నాడు యువత భవిష్యత్ గురించి ఆలోచించలేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలకు ఉద్యోగ నియామకాలపై అనుమానాలు ఉంటే ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు భర్తి చేశామో అసెంబ్లీలో నివృత్తి చేస్తామని తెగేసి చెప్పారు. అనవసరంగా సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే కుట్ర చేస్తే సహించబోమని, ప్రజలే తిప్పికొడుతారని స్పష్టం చేశారు.

**నడ్డా అడ్డగోలుగా మాట్లాడవద్దు....**

తెలంగాణ గడ్డమీదకు వచ్చిన బీజేపి జాతీయ అధ్యక్షులు నడ్డా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై అడ్డగోలుగా మాట్లాడవద్దని హెచ్చరించారు. బీజేపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్ , యూపి, మధ్య ప్రదేశ్ రాష్ట్రం లోని ఎక్కడైనా 55 వేల ఉద్యోగాలు మొదటి సంవత్సరంలో ఇచ్చినట్లు లెక్కలు చెపితే దేశరాజధాని ఢిల్లీ నడి బజారులో క్షమాపన చెప్తానని సవాల్ విసిరారు.

**సంక్రాంతికి రైతు ఖాతాల్లో గలగలలు... బీఆర్‌ఎస్ గుండెల్లో దడదడలు....**

సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు ఖాతాలలో గలగల పడుతుంటే బీఆర్‌ఎస్ గుండెల్లో దడ పుడుతుందని అన్నారు. దీనిపై ఎవరెన్ని చెప్పినా రైతులు నమ్మకంతో రైతులు సన్న వడ్లు పండించి సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలతో పాటు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యంతో బువ్వ తినేందుకు రైతులు సన్న వడ్లు పండించాలని, ఆ పంటకు బోనస్ 500 చెల్లించి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.



## 'మహబూబ్‌నగర్'లో భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

కిందట తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గోదావరి నది పరివాహక జిల్లాలో భూకంపం సంభవించగా, ఈ రోజు(డిసెంబర్ 07న) మహబూబ్‌నగర్ లోనూ ప్రకంపనలు వచ్చాయి. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంగా కూడా భూప్రకంపనలు రావటంతో జనం తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

**హిమాచల్ ప్రదేశ్‌లోనూ....**

సిమ్లా : హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

## చెరువులోకి దూసుకెళ్లిన కారు

(మొదటి పేజీ తరువాయి)

భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆరుగురు యువకులు కారులో హైదరాబాదు నుండి పోచంపల్లికి వస్తున్న క్రమంలో జలాల్పురం చెరువు కట్ట వద్ద మూలమలుపు ఉండటం వల్ల వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి చెరువులో పడిపోయింది. వెంటనే సమాచారం తెలుసుకున్న పోలీసులు జెసిబి సహాయంతో కారును బయటకు తీశారు. ఐదుగురు అక్కడికక్కడే చనిపోగా ఒక యువకుడు కారు అద్దాలు ధ్వంసం చేసి సురక్షితంగా బయటపడ్డాడు. చనిపోయిన వారు వంశి విగ్నేష్ బాలు వినయ్ హర్ష ఎల్బీనగర్‌కు చెందిన 21 లోపు వయసు వారీగా పోలీసులు గుర్తించారు. చనిపోయిన వారిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై భాస్కర్ రెడ్డి తెలిపారు.

## నాలుగేళ్లలో భారతదేశానికి మోడల్‌గా తెలంగాణ

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని, మరోవైపు అప్పులు తీర్చుకుంటూ ముందుకు పోతున్నామని.. మొదటి ఆరు నెలలు పార్లమెంటు ఎన్నికల కోడ్ కిందికి పోగా మిగిలిన ఆరు నెలల్లోనే అద్భుతాలు సృష్టించామని, మిగిలిన 4 ఏళ్లలో తెలంగాణను యావత్ భారతదేశానికి ఒక మోడల్గా చేసి చూపిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన నల్లగొండలో భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. పదేళ్లు పాలించిన బీఆర్‌ఎస్ నేతలు నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టును పదేళ్లలో పూర్తి చేయలేక పోయారని అన్నారు. శ్రీశైలం సొరంగ మార్గం 10 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా ఏడాదికి ఒక్క కిలోమీటర్ తోవ్విన అది పూర్తయ్యేది.. కృష్ణా జలాలు గలగల పారేవి కానీ టిఆర్‌ఎస్ నేతలు పట్టించుకోలేదని అన్నారు. ఒక ఎస్ ఎల్ బి సి సొరంగమే కాదు, బ్రాహ్మణ వెల్లెంలా, డిండి, నక్కలగండి అన్ని పక్కకు పడేశారని అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రారంభించినప్పుడు జిల్లా ప్రజలకు బీఆర్‌ఎస్ నేతలు సినిమా చూపించారని విమర్శించారు. జిల్లాలో ఒకేరోజు మెడికల్ కళాశాల ప్రారంభించి పేదలకు వైద్యం, యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ లో విద్యుత్ ప్రారంభించి విద్యుత్ ఉత్పత్తి, బ్రాహ్మణ వెల్లెముల ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి సాగునీరు ఒకేరోజు వైద్యం, విద్యుత్తు, సాగునీరు నల్లగొండ ప్రజానీకానికి అంకితం చేశామని తెలిపారు.

**నల్లగొండ అంటే కేసీఆర్‌కు కసి : మంత్రి కోమటిరెడ్డి**

నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ లాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్ఎల్‌బిసిని పూర్తిచేసేందుకు మాట ఇచ్చారని అందుకే శ్రీశైలం సొరంగ మార్గానికి తాను డబుల్ ఆర్ ప్రాజెక్టుగా పిలుచుకుంటున్నామని రోడ్డు భవనాల సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 44 కిలోమీటర్లసొరంగ మార్గం నల్లగొండ జిల్లాలో ఉందని సీఎం కూడా సొరంగ మార్గం దేశంలో ఏ రాష్ట్రానికి పోటీ కాదని, ప్రపంచ దేశాలకు పోటీగా నిలిచేవిధంగా నిర్మిస్తున్నామన్నారు. నల్లగొండ అంటే మాజీ సీఎంకు కసి ఉందని, కూలిపోయే ప్రాజెక్టు కాళేశ్వరం కట్టించారు కానీ ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడంతో ఉమ్మడి నల్లగొండ ప్రజలంతా కసితో 11మంది ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపీలను గెలిపించి బీఆర్‌ఎస్‌ను బొంద పెట్టారని అన్నారు. బహిరంగ సభలో జిల్లా ఇన్‌చార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,దామోద రాజనర్సింహ, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామెల్, బాలు నాయక్, బీర్ల అయిలయ్య, కుంభం అనీల్ రెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి,ఉత్తమ్ పద్మావతి, బీఎల్ఆర్, ఎంపీలు కుందూరు రఘువీర్‌రెడ్డి,చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కార్పోరేషన్ చైర్మన్‌లు గుత్తా అమిత్‌రెడ్డి, పటేల్ రమేష్, మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో యూనిట్-2 జాతికి అంకితం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ / నార్కట్‌పల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులో యూనిట్2 ప్లాంట్‌ను శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని ప్రారంభించారు. ఈ విద్యుత్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. భారీ బందోబస్తు నిర్వహించారు. 3.15గంటలకు రావాల్సిన సీఎం 4.07 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా యాదాద్రి పవర్‌ప్లాంట్‌కు చేరుకున్నార. 4.20 గంటలకు ప్రత్యేక ఉత్పత్తిని ప్రారంభించి 800 మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. తిరిగి కాన్వాయ్ ద్వారా తిరిగి నల్లగొండకు వెళ్లిపోయారు. మొత్తం మీద 53 నిమిషాలు ప్లాంట్‌లోనే ఉండి అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు.

**ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పైలాన్ ఆవిష్కరణ**

అంతకు ముందు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాలలో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పైలాన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం నల్లగొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లెంల వద్ద ఆవిష్కరించారు. అనంతరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుట్ట సుఖేందర్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ, భువనగిరి ఎం పి లు కుందూర్ జయవీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎం ఎల్ ఎ లు వేముల వీరేశం, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,బాలు నాయక్, బీర్ల ఐలయ్య,మందుల శామ్యూల్, నేతి విద్యా సాగర్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, జిల్లా ప్రాజక్టుల ఈ ఎన్ సి అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు బత్తుల ఉషయ్యా, జిల్లా నాయకులు సట్టు సత్తయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, భరత్ గౌడ్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోకస్ క్రీడ



(చదరంగం వీరుడి జన్మదినం నేడు)

# చెస్ 'విశ్వనాథుడు' ఆనంద్

భారత చెస్ గురించి చెప్పాలంటే, మొట్టమొదటగా విశ్వనాథన్ ఆనంద్ పేరును ప్రస్తావించాలి. ఆధునిక భారత చదరంగానికి అతను మారుపేరయ్యాడు. భారత తొలి గ్రాండ్ మాస్టర్‌గా, భారత్ నుంచి తొలి ప్రపంచ చాంపియన్‌గా ఎదిగాడు. దేశంలో చెస్‌కు ఆదరణ పెరగడానికి దోహదపడ్డాడు. అభిమానులు 'విషి'గా పిలుచుకునే ఆనంద్ 1969, డిసెంబర్ 11న తమిళనాడలోని మైలాడుతురైలో జన్మించారు.అతని తండ్రి,విశ్వనాథన్ అయ్యర్, సదరన్ రైల్వేస్‌లో పనిచేసేవాడు. తల్లి సుశీల చెస్ క్రీడాకారిణి. అందుకే ఆనంద్ చిన్న వయసు నుం చే చెస్ ఆసక్తి పెంచుకున్నడు. చెన్నైలోనిడాన్ బాస్కోలో మెట్రిక్యులేషన్, హయ్యర్ సెకండరీ స్కూల్ నుంచి పాఠశాల విద్యను అభ్యసించాడు. చెన్నైలోనిల యోలా కళాశాల నుండి బ్యాచిలర్ ఆఫ్‌కామర్స్ (బికాం) పట్టా పొందాడు. తల్లి సుశీల, కుటుంబ స్నేహితురాలు దీపా రామకృష్ణన్ ప్రోత్సాహంతో 6 సంవత్సరాల వయస్సులో అతను చెస్ ఆడడం మొదలుపెట్టాడు.1983లో,తన14వ ఏట విషి జాతీయ సబ్‌జూనియర్ చెస్ ఛాంపియన్‌షిప్‌ను గెల్చుకోవడం, జాతీయ స్థాయిలో తన మొదటి విజయాన్ని రుచి చూశా డు.మరుసటి సంవత్సరం, ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గెలుచుకున్న అతి పిన్న వయస్కుడైన భారతీయుడుగా రికార్డు నెలకొల్పాడు. ఒక సంవత్సరం తర్వాత అతను జాతీయ చెస్‌ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నాడు.1987లో, అతను ప్రపంచ జూనియర్ చెస్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు. ఈ ఘనత సాధించిన మొదటి భారతీయుడుగా రికార్డు నెలకొల్పాడు.ఒక సంవత్సరం తర్వాత భారతదేశంలో శక్తి ఫైనాన్స్ అంతర్జాతీయ చెస్‌టోర్నమెంట్‌ను కైవసం చేసుకోవడంద్వారా భారతతొలి గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించాడు. 2000లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అద్వితీయ ప్రతిభ కనబరిచాడు. ఫైనల్‌లో అతను అలెక్సీ షిరోవ్‌ను ఓడించి, విశ్వవిజేత అయ్యాడు. అమెరికా చెస్‌దిగ్గజం, ఆనంద్ 1980 దశకం మధ్యకాలం నుండి చెస్ ప్రపంచంలో ప్రకంపన లు సృష్టించిన ఆనంద్ 2007నుండి2013 వరకు ఆధిపత్యాన్ని చెలాయించా డు. చెస్‌లో అత్యుత్తమ ఆటగాడికి ప్రతి ఏటా ఇ చ్చే 'చెస్‌ఆస్కార్'అవార్డునుఅతను ఆరు పర్యాయాలు (1997, 1998, 2003,2004,2007, 2008) గెల్చుకున్నాడు. చదరంగంలో తన ప్రయాణాన్ని పంచుకోవడానికి 'మై బెస్ట్ గేమ్స్ ఆఫ్ చెస్'అనే పుస్తకాన్ని రాశాడు. 1998లో ఈ పుస్తకానికి బ్రిటిష్ చెస్ ఫెడరేషన్ 'బుక్ ఆఫ్‌ది ఇయర్' అవార్డును పొం దాడు. 18 సంవత్సరాల వయస్సులోనే ఆనం ద్ ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీఅవార్డును అందుకున్నా డు. పద్మవిభూషణ్ అ వార్డు (2007) పొందిన మొదటి క్రీడాకారుడిగా కొత్త చరిత్ర లిఖించాడు. 1991–92లో క్రీడారంగ అ త్యున్నత పురస్కారం 'రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న' అవార్డును అందుకున్న మొదటి క్రీడాకారుడిగాకీర్తిప్రతిష్టలు సంపాదించుకున్నాడు.ఆనంద్ తమిళం, ఆంగ్లంతోపాటు,ఫ్రెంచ్, జర్మన్,స్పానిష్ భాషలలో అనర్గళంగామాట్లాడగలడు. అత్యంత వేగంగా ఎత్తు లు వేయడంలో ఆరితేరిన విషి, సంప్రదాయ చెస్ కంటే 'ర్యాపిడ్ చెస్'లో తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించాడు.



ఆనంద్ ఘనతకు లభించిన గుర్తింపుగా, 1988లో కనుగొన్న ఒక చిన్న గ్రహానికి అధికారికంగా '(4538) 'విషయానందం' అని పేరు పెట్టారు. ప్రపంచ వ్యాప్తంగా అతనికి ఉన్న క్రేజ్ కి ఇదో ఉదాహరణ మాత్రమే. అతనికి చెస్‌తో పాటు అనేక రకాల అభిరుచులు ఉన్నాయి. ఖగోళ శాస్త్రంలో ఆసక్తి ఎక్కువ. అమెరికాకు చెందిన కార్ల్ సాగన్ ఖగోళ శాస్త్రంపై రాసిన 'గాస్మోస్' పుస్తకం అతని ఆల్ టైమ్ ఫేవరెట్. ఆనంద్ గొప్ప చరిత్రకారుడు కూడా. గణాంకాల పట్ల కూడా అభిరుచి ఉంది. 'అంతర్ దృష్టి' తన విజయాలకు మూలమని ప్రకటించిన ఆనంద్, ఎవరికి వారు తమను తాము అర్థం చేసుకోవాలని, బలాబలాలను నిష్పాక్షికంగా బేరీజు వేసుకొని, జీవితంలో ముందడుగు వేయాలని సూచిస్తున్నాడు. అంతర్జాతీయ చెస్ సమాఖ్య 'ఫిడే' రేటింగ్స్‌లోనూ ఆనంద్ ముందు వరుసలో నిలిచాడు. 2006 ఏప్రిల్‌లో అతను 2800 ఎలో రేటింగ్ మార్క్‌ను అధిగమించడం ద్వారా, అంతకు ముందు ఈ ఘనతను అందుకున్న గ్యారీ కాస్పరోవ్,వ్లాదిమీర్ క్రామ్నిక్, వెసెలిన్ తపలోవ్ తర్వాత, నాలుగో ఆటగాడిగా చరిత్ర నెలకొల్పాడు. 2010, నవంబర్ 7న, అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామాకు భారత పర్యటనలో భాగంగా,నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ విందు ఇచ్చారు. ఆఅరుదైన కార్యక్రమానికి హా జరయ్యే అవకాశం ఆనంద్‌కు మాత్రమే దక్కిం ది. అంతర్జాతీయ చెస్‌లో రాణిస్తున్న మన దేశానికిచెందిన ఎంతోమంది క్రీడాకారులకు ఆనంద్ స్ఫూర్తిప్రదాత. ఈ జాబితాలో, ప్రస్తుతం సింగపూర్‌లో జరుగుతున్న ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ కోసం చైనా ఆటగాడు డింగ్ లిరెన్‌తో పోటీపడుతున్న చాంలెంజర్, భారత గ్రాండ్ మాస్టర్ గుకేష్ దొమ్మరాజు కూడా ఉన్నాడు.

# ఇద్దరు మిత్రులు..ఎంత వ్యత్యాసం!

క్రమశిక్షణ ఒక మనిషిని ఎంత ఉన్నత స్థాయికి చేరుస్తుందో... క్రమశిక్షణా రాహిత్యం ఏ విధంగా అథఃపాతాళానికి తొక్కేస్తుందో చెప్పడానికి ఇంతకు మించిన నిదర్శనం లేదు. భారత బ్యాటింగ్ దిగ్గజం సచిన్ తెందూల్కర్, అతనితో కలిసి పాఠశాల టోర్నీలో 664 పరుగుల భాగస్వామ్యాన్ని అందించి, అసాధారణ ప్రతిభావంతుడిగా పేరు సంపాదించిన వినోద్ కాంబ్లి ఇటీవల ముంబయిలోని శివాజీ పార్క్‌లో తమ గురువు రమాకాంత్ ఆచ్రేకర్ స్మారక కార్యక్రమానికి వీరిద్దరూ హాజరయ్యారు. సచిన్‌ను చూసి తీవ్ర భావోద్వేగానికి గురైన కాంబ్లి, అతని చేతులను గట్టిగా పట్టుకొని, ఏదో మాట్లాడడానికి ప్రయత్నించడం, ఎంతకీ విడిచిపెట్టకపోవడంతో పక్కనున్న వ్యక్తి చేతులను విడిపించడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో సచిన్‌కు, అతని చిన్ననాటి స్నేహితుడు కాంబ్లికి ఉన్న తేడా చాలా స్పష్టంగా కనిపించింది. సచిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన మూడేళ్లకు కాంబ్లి తొలి టెస్టు మ్యాచ్ ఆడాడు. అయితే, సచిన్‌తో సమాన ప్రతిభాపాటవాలున్న బ్యాట్స్‌మన్‌గా గుర్తింపు సంపాదించాడు. ముంబయిలో పుట్టిపెరిగిన అతను అద్భుతమైన స్ట్రోక్ ప్లేయర్. తన తొలి రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో, ఎదుర్కొన్న మొదటి బంతినే సిక్స్ కొట్టిన ఘనత అతనిది. మొదటి ఏడు టెస్టుల్లో రెండు డబుల్ సెంచరీలు, మరో రెండు సెంచరీలు సాధించాడు. అతని ఫుట్‌వర్క్ బౌలర్లకు అర్థమయ్యేది కాదు. ఎలాంటి బంతినైనా అవలీలగా ఆడే సత్తా కాంబ్లి సొంతం. ప్రపంచ మేటి స్పిన్నర్ షేన్ వార్న్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే ఎంతటి గొప్ప బ్యాట్స్‌మన్ అయినా జంకుతాడు. అయితే, వార్న్ వేసిన ఒక ఓవర్‌లో కాంబ్లి 22 పరుగులు చేసి సత్తా చాటాడు. గల్లీ పొజిషన్‌లో అత్యంత వేగంగా బంతిని బౌండరీకి తరలించే 'ఫ్లాష్ షాట్లు' కాంబ్లికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. అదే అతని ట్రేడ్‌మార్క్ షాట్. ఇంతటి ప్రతిభ ఉన్నప్పటికీ, క్రమశిక్షణా రాహిత్యం అతని పతనానికి కారణమైంది. మద్యానికి బానిసై కెరీర్‌ను నాశనం చేసుకున్నా డు. 1995లో తన కెరీర్‌లోని చివరి టెస్టు ఆడే సమయానికి అతని వయసు కేవలం 24 సంవత్సరాలు. 2000 సంవత్సరం తర్వాత అతను భారత వన్డే జట్టులో చోటు సంపాదించుకోలేకపోయాడు. 2009లో క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. కెరీర్‌లో మొత్తం 18 టెస్టు ల్లో 1084 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 227 పరుగులు. 104 వన్డే ఇంటర్నేషనల్స్ ఆడి 2477 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతని అత్యధిక స్కోరు 106 పరుగులు. టె స్టుల్లో డబుల్ సెంచరీ చేసిన పిన్న వయస్కుల జాబితాలో కాంబ్లిది మూడో స్థానం (21 సంవత్సరాల 32 రోజులు). టెస్టు క్రికెట్‌లో డకౌట (సున్నా పరుగులు) కాకుండా ఎక్కువ ఇన్నింగ్స్ ఆడిన ఐదో బ్యాట్స్‌మన్ అతను (59 ఇన్నింగ్స్). జీవితాన్ని ఏ విధంగా తీర్చిదిద్దుకోవాలో ప్రపంచానికి సచిన్ నేర్పిస్తే, విచ్చలవిడి జీవితం... దుబారా... వ్యసనాలకు బానిసక కావడం... క్రమశిక్షణా రాహిత్యం వం టి అవలక్షణాలు జీవితాన్ని ఏ విధంగా నాశనం చేస్తాయో కాంబ్లి జీవితం చెప్తున్నది. సచిన్‌తో సమానంగా నిలబడిగిన సత్తా ఉన్న ఆటగాడు, అత్యంత దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్నాడంటే, అతని స్వయంకృతమే. సాయం చేయగల స్థితిలో ఉన్నప్పటికీ సచిన్ తనను నిర్లక్ష్యం చేశాడంటూ గతంలో నోరుపారేసుకున్న కాంబ్లి, నేడు అతనితో మాట్లాడడానికి వెంపర్లాడడం దయనీయం. కానీ, ఈ పరిస్థితికి కారణం ముమ్మాటికీ అతనే.



# పట్టుదలకు మారుపేరు..



ఒలింపిక్స్‌లో పాల్గొన్న తొలి ఆఫ్రికన్ నీగ్రోలు లెన్ తవూ (లెన్ తౌన్యాన్), యస్మానీ (జన్ మహియానీ). అమెరికాలోని సెయింట్ లూయిస్ వేదికగా జరిగిన 1904 ఒలింపిక్స్‌లో వీరిద్దరూ భాగస్వాములయ్యారు. ఆగస్టు 30న జరిగిన పురుషుల మారథాన్‌లో వీరు పాల్గొన్నారు. స్వానా గిరిజన తెగకు చెందిన తౌన్యాన్, మహియానీ పేర్లను సరిగ్గా పలకడం, రాయడం చేతగాని ఒలింపిక్ నిర్వాహకులు వారి పేర్లను లెన్ తవూ, యస్మానీగా మార్చేశారు. చివరి నిమిషంలో వీరి ఎంట్రీ ఖరారైంది. కాళ్లకు బూట్లు కూడా లేకుండా మారథాన్‌లో పాల్గొన్న వారి ఆత్మవిశ్వాసానికి ప్రేక్షకులు జేజేలు పలికారు. అత్యంత కఠినమైన దారిలో, రాళ్లను, గుంటలను దాటుకుంటూ వీరు లక్ష్యం దిశగా పరుగెడుతున్నప్పుడు, ఎంతో మంది ఉత్సాహపరిచారు. ఈ పోటీలో లెన్ తవూ 9, యస్మానీ 12 స్థానాలను దక్కించుకున్నారు. అయినప్పటికీ, వారు చూపిన ధైర్యం, మారథాన్‌ను పూర్తి చేయాలన్న సంకల్పం అనన్య సామాన్యం. ఒలింపిక్స్‌లో పాల్గొనే అర్హత సంపాదించడమే వీరికి అతి గొప్ప విజయం. మార్గమధ్యంలో ఎంతో మంది పోటీదారులు అస్వస్థతకు లోనై, మధ్యలోనే మానేసినప్పటికీ, తమ పరుగును కొనసాగించడం వీరు సాధించిన మరో ఘనత. లక్షలాది మంది ఆఫ్రికన్ నీగ్రో అథ్లెట్లకు వీరే మార్గదర్శకులు... స్ఫూర్తిప్రదాతలు.

# లెజెండరీ బాక్సర్లు ఒకే ఫ్రేమ్‌లో...



ఒకే చోట చేరిన ప్రపంచ మేటి బాక్సర్లు (నిల్చున్న వరుసలో ఎడమ నుంచి కుడికి) కెన్ నార్టన్, జార్జి ఫోర్మన్, లారీ హోమ్స్, (కూర్చున్న వారిలో ఎడమ నుంచి కుడికి) జో్‌ఫ్రేజర్, మహమ్మద్ అలీ.

# మెనూ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనం ఎలా పెడతారు?

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** మెనూ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనాన్ని అందించడం ఎలా అని ఎఐటియుసి రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని అన్నారు. శనివారం నందలి రైస్‌మిల్లర్ పిట్టర్స్ అసోసియేషన్ ఎఐటియుసి భవన్‌లో జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల 2వ మహాసభను నిర్వహించారు. ముందుగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు జెండా ఎగురవేసి అనంతరం ఈ మధ్యకాలంలో మరణించిన బాల మల్లేష్, సిపిఐ నాయకులు పోటు ప్రసాద్, గద్దర్ తదితర క్రామేడ్లకు నివాళులర్పించారు. ఈ మహాసభకు బైరి సాయమ్మ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సమస్యలను పరిష్కరించటానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 వేల పాఠశాలలో 54 వేల పై చిలుకు వంట కార్మికులు 23 సంవత్సరాలుగా వెట్టిచాకిరికి గురవుతున్నారన్నారు. కార్మికుల శ్రమను దోచుకోవటంతో పాటు ఆర్థికంగా అప్పుల పాలు చేసే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడోక ప్రాంతంలో ప్రభుత్వం పంపిన నాణ్యత లేని బియ్యంతో పిల్లలు అనారోగ్యం పాలైతే దానిపై విచారణ జరపకుండా మధ్యాహ్న భోజన ఏజెన్సీలను తొలగించటానికి పాల్పడుతున్నారన్నారు. అంతేగాకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మాదిరిగా కోడిగుడ్లు, గ్యాస్ నాణ్యమైన సన్నరకం బియ్యాన్ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య, సుధాకర్, నర్సింగరావు, చక్రపాణి, హన్మాండ్లు, నాగలక్ష్మి, రూప, గంగామణి, రమ్య, గంగాధర్, సవిత, కవిత, కార్మికులు పాల్గొన్నారు.



# వీరచరిత్ర గల ఉద్యమ పార్టీ సిపిఐ

సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** దేశంలో నిరంతరం ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసి ఉజ్వల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)100 వసంతాల ఉత్సవాల సందర్భంగా ఈనెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్.జి.కాలేజి మైదానంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశానికి పల్లా వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ స్వాతంత్రం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీరచరి త్ర గల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందన్నారు.తెలంగాణ ప్రాంతంలో ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు, నిజాం పాలన గోరికట్టి తాడిత, పీడిత ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసి విజయం సాధించిన ఉజ్వల చరిత్ర సిపిఐ పార్టీకి దక్కిందన్నారు. పాలకులు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై ఎర్రజెండాతో పేద ప్రజలను చైతన్యం చేసి సిపిఐ నిరంతరం ప్రజా పోరాట నిర్వహిస్తుందన్నారు. ఇంతటి సుధీర్ఘపోరాట చరిత్ర కలిగిన సిపిఐ వంద ఏండ్లలో అడుగుపెడుతున్న సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 30న బహిరంగ సభ నిర్వహిస్తామని ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జిల్లాలో సాగు,తాగు నీరు అందించాలని సిపిఐ చేసిన అనేక పోరాటల ఫలితంగానే నేడు పాలకులు ప్రాజెక్టుల పూర్తి కోసం కృషి చేస్తున్నారన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. అదే విధంగా ప్రాజెక్టులో అలాట్మెంట్ అయిన కిష్టాపురం ఎడమ కాలువ ద్వారా మునుగోడులోని 10 గ్రామాలకు సాగునీరు అందించాలని కోరారు. అదేవిదంగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి, నక్కల గండి ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ఈ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు పాలకులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. స మావేశానికి గురుజ రామచంద్రం అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకరావు, రాష్ట్ర నాయకులు ఉజ్జని యాదగిరిరావు జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి. లొడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్అంజయ్య చారి, బొలుగురి నరసిం హ, టి. వెంకటేశ్వర్లు, రామలింగయ్య తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆటో, క్యాబ్స్ డ్రైవర్స్ సంఘాల జెఎసి నాయకులు భేటీ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆటో, క్యాబ్స్ డ్రైవర్ల సమస్యలను తప్పకుండా పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామి ఇచ్చారని తెలంగాణ ఆటో, క్యాబ్స్ డ్రైవర్స్ సంఘాల జెఎసి నాయకులు తెలిపారు. శనివారం తెలంగాణ ఆటో,క్యాబ్స్ డ్రైవర్స్ సంఘాల జెఎసి కన్వీనర్ బి.వెంకటేశం (ఎఐటియుసి), జెఎసి నేతలు వి.మారయ్య (బిఆర్‌టియు),వి.ప్రవీణ్(టియుసిఐ),ఎ.సత్తిరెడ్డి (టిఎడిఎస్), ఎంఎ.సలీమ్ (యుటిఎడిడబ్ల్యుఎ), ఎండి. ఒమర్ ఖాన్, ఎం.కృష్ణ (ఎఐటియుసి)లతో కూడిన ఆటో యూనియన్ల జెఎసిల ప్రతినిధుల బృందం మంత్రి పొన్నంతో సమావేశమైంది. ఈ సందర్భంగా జెఎసి ప్రతినిధుల బృందం మంత్రి ముందు 13 డిమాండ్ల ప్రతిపాదించిందనిజెఎసి కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తమ డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించారని, అధికారులతో చర్చించి న్యాయబద్ధమైన డిమాండ్లను ఈ నెల 14 తేదీలోపు పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. 9తేదీ వరకు ప్రజా పాలన విజయోత్సవాలు, ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో 14తేదీ వరకు సమయం ఇవ్వాలని మంత్రి కోరడంతో జెఎసి ప్రతినిధుల బృందం అంగీకరించిందని వెంకటేశం వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సైతం కలిసి తమ సమస్యలను విన్నవిస్తామని చెప్పారు. ఇది ఉద్యమ విరామం మాత్రమేనని ఒకవేళా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే జెఎసి మళ్లీ ఉద్యమ బాట పడుతుందని ఆయన తెలిపారు.

**జెఎసితోనే ఆటోకార్మికుల సమస్యలు పరిష్కారం**

గడిచిన 10 ఏళ్లుగా ఆటో యూనియన్ల జెఎసి ఉద్యమాల ఫలితంగానే ఆటో రిక్షా డ్రైవర్ల సమస్యలు పరిష్కారం లభించిందని వెంకటేశం తెలిపారు. కొన్ని బుర్జువా సంఘాలు తమ జెఎసిపై ఆరోపణలు చేస్తున్నాయని,ఆటో కార్మికుల కోసం ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆటో జెఎసి యూనియన్ ఇచ్చిన సమ్మే పిలుపు కారణంగానే ప్రభుత్వంలో కదలిక వచ్చిందని, ఇది ఆటో డ్రైవర్ల విజయమని ఆయనపేర్కొన్నారు.

# అందరూ కలిసి రాష్ట్రాన్ని బాగు చేసుకుందాం

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

దీర్ఘకాలిక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి : ఉద్యోగ జెఎసి వినతి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రా న్ని అందరూ కలిసి బాగు చేసుకుందామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నా రు. కుల గణన పూర్తయిన తర్వాత ప్రభుత్వం రూపొందించే 'సమగ్ర కార్యాచరణ ప్రణాళిక'లో ప్రతి ఒక్కరిని భాగస్వా మ్యం చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టినందుకు 'తెలంగాణ ఉద్యోగ , గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల కార్మిక, పెన్షనర్స్ జెఎసి' ప్రతినిధులు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జెఎసి చైర్మన్ మారం జగదీశ్వ ర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, దేవరకొండ సైదులు తదితరులు డిప్యూటీ సిఎం భట్టికి 'మహాత్మ జ్యోతిబాపూలే' చిత్రపటాన్ని బహుకరించి, భారీ గజమాల,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మా ట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకు న్న సందర్భంగా నిర్వహిస్తున్న 'కార్నివాల్ ఉత్సవాల్లో' రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించా రు. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశం తో ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేకు సంపూర్ణ సహకారం అందించి భాగస్వామ్యమైన ప్రభుత్వ ఉద్యోగులను ఆయన అభినంధించారు.

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగ , గెజిటెడ్ అధికారుల, ఉ పాధ్యాయుల కార్మిక, పెన్షనర్స్ జెఎసి జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కోరారు. సిసిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని, రాష్ట్ర జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను/ ఆఫీసర్స్ కిమటీని ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను లేదా మెడికల్ ఇన్‌వాలిడేషన్‌లను క్లియరెన్స్ క్లియరెన్స్ నిమిత్తం రాష్ట్ర స్థాయిలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ ఉద్యోగులకు కమిటీని ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# హామీలను అమలు చేయకపోతే పోరాటం తప్పదు: వెంకటస్వామి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని, లేని యెడల హామీల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం గన్నేరువరం సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం చొక్కల శ్రీశైలం అధ్యక్షతన ముదిరాజ్ సంఘ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలకు ఒకటి, రెండు మాత్రమే అమలు జరుగుతున్నాయని, అన్ని హామీలను అమలు చేయల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పార్టీ సభ్యత్వాన్ని నూతన గ్రామాలకు విస్తరించాని, ఈనెల 26న సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు బోనగిరి మహేందర్, మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, వివిధ గ్రామాల నాయకులు కూన కిష్టయ్య, కూన మల్లయ్య, బోయిని మల్లయ్య, లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి అంగీకారం



ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**ప్రజాపక్షం /కాసిపేట :** నవంబర్ 28న డైరెక్టర్ పరిధిలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల అనేక పెండింగ్ సమస్యలు పరిష్కారానికి చర్చించినట్లు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. శనివారం మందమర్రి ఏరియా కాసిపేట 1గనిపై నిర్వహించిన ద్వార సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి స్ట్రక్చర్ మీటింగ్ జరగకపోవడవలన కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉండిపోయాయని నవంబర్‌లో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్‌లో మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్, అన్ఫిట్ అయినవారికి సర్ఫేలో అదేపని ఇవ్వాలనే దానిపై చర్చిచమన్నారు. డిస్మిస్ కార్మికుల ఉద్యోగాలు, గనులపై ఉన్న క్యాంటీన్లను యాజమాన్యమే కార్మికులతో నడిపే ఒప్పందంతో పాటు వారికి సబ్సిడీ రేట్లు పెంచడం వంటి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. మెరిట్ స్కాలర్షిప్ గతంలో 2000ర్యాంక్ వరకే ఉండేదని ప్రస్తుత సమావేశంలో 8000 ర్యాంక్ వరకు పెంపుకు కృషి చేయడం జరిగిందన్నారు. కార్మికులకు ప్రోత్సాహ బహుమతి ఇచ్చేందుకు యాజమాన్యంతో చర్చించడం జరిగిందని, దాంతో ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని అన్నారు. మారు పేర్లపై పని చేసే వారిని, వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించే విషయంతో పాటు వన్ టైం సెటిల్మెంట్ కొరకు, కార్మికులకు రావలసిన అలవెన్స్‌లు, క్యాడర్ స్కిం, ఇపి ఆపరేటర్ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ సెక్రెటరీ ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నరసయ్య, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు బియ్యాల వెంకటస్వామి, బ్రాంచ్ సహకారదర్శి దాసరి తిరుపతి గౌడ్, సభాధ్యక్షులు ఎస్. నాగేశ్వరరావు, చిప్పరి శ్రీహరి, ఫిట్ సెక్రెటరీ మినుగు లక్ష్మీ నారాయణ, ఆడెపు రవిందర్, సిగ్గేమ్ శంకర్, రంజిత్ కుమార్, అశోక్, రాజేందర్, సురేష్, మైండ్స్ కమిటీ సేఫ్టీ కమిటీ ఫిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### రెండు దశాబ్దాల్లో మూడు రెట్లు

# పెరుగనున్న వృద్ధ భారతం

**న్యూఢిల్లీ:** భారతదేశంలో వద్ధుల జనాభా వేగంగా పెరుగుతోందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రానున్న 25 ఏళ్లలో దేశంలో వద్ధుల సంఖ్య మూడు రెట్లు పెరగనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతదేశంలో వద్ధుల సంఖ్య దాదాపు 10.40 కోట్లు (104 మిలియన్లు). ఇది 2050 నాటికి 31.90 కోట్లకు (319 మిలియన్లు) చేరవచ్చని నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న వద్ధులకు ఆరోగ్య సంరక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు తక్షణమే దష్టి సారించాల్సిన అవసరం ఉందని అంటున్నారు. వద్ధాప్య దశలో శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తద్వారా వద్ధులు దీర్ఘకాలం జీవించగలుగుతారు. అయితే ఇదే సమయంలో వద్ధుల ఆరోగ్య సం బంధిత సవాళ్లు అంతకంతకూ పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచమ్) నేషనల్ కౌన్సిల్ ఆన్ సీఎస్ఆర్ చైర్మన్ అనిల్ రాజ్‌పుత్ ఇటీవల ఒక సదస్సులో మాట్లాడుతూ వద్ధులకు వారి స్వతంత్రతను కాపాడుకునేందుకు, చురుకుగా ఉండటానికి అనువైన విధానాలు అనుసరించడం అవసరమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వద్ధాప్యం అనేది 21వ శతాబ్దపు అతిపెద్ద సామాజిక సవాళ్లలో ఒకటిగా మారింది. వచ్చే రెండున్నర దశాబ్దాల్లో భారతదేశంలో వద్ధుల సంఖ్య మూడు రెట్లు పెరుగుతుందనే అంచనాలున్నాయి.



వద్ధాప్య సంరక్షణపై కార్పొరేట్ రంగం, సమాజం, ప్రభుత్వాలు క్రియాశీల సహకారం అందించడం అవసరమని నిపుణులు చెబుతున్నారు. న్యూఢిల్లీలోని సర్ గంగారాం ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ సుభాశ్ మంచాంద ఇదే అంశంపై మాట్లాడుతూ వద్ధులకు వచ్చే గుండె జబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహం, కీళ్ల సమస్యలను నియంత్రించడంలో యో గా ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు. యోగాభ్యాసం వద్ధాప్య ప్రభావాలను నెమ్మదింపజేస్తుందని శాస్త్రీయ అధ్యయనాలు నిరూపించాయి. వద్ధులు క్రమం తప్పకుండా యోగా చేయాలని, ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని సుభాశ్ పేర్కొన్నారు. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో గల వద్ధాప్య క్లినిక్ మాజీ సీనియర్ సలహాదారు ప్రొఫెసర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, సంతోషకరమైన వద్ధాప్యం కోసం ప్రజలు సమతుల ఆహారం తీసుకోవడం చాలా అవసరమని అన్నారు. అనారోగ్యకరమైన ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. వ్యాయామం రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని, వ్యాధులను నివారించడానికి సహాయపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ 30 నుండి 60 నిమిషాల పాటు శారీరక శ్రమ లేదా వ్యాయామం చేయాలని, తగినంతసేపు నిద్రించాలని సలహా ఇచ్చారు.

# కుబేరుల్లో భారత్‌కు మూడోస్థానం



### 2024లో 185కు పెరిగిన బిలియనీర్లు: జాబితాలోకి కొత్తగా 32 మంది

**న్యూఢిల్లీ:** అత్యధిక మంది కుబేరులు ఉన్న దేశం గా భారత్ మూడవ స్థానంలో నిలిచింది. 835 మందితో అమెరికా అగ్రస్థానంలో ఉంటే... 427 మందితో చైనా రెండవ స్థానంలో ఉంది. 2024 నాటికి భారత్‌లో సంపన్నుల సంఖ్య 185కు చేరిం ది. అంటే 12 నెలల్లో 32 మంది బిలియనీర్ల జాబితాలోకి చేరారు. బిలియనీర్ల సందప ఏడాది కాలం లో 42.1శాతం పెరిగి 905.6 బిలియన్ డాలర్లు అయ్యింది. ఈ మేరకు యూబీఎస్ బిలియనీర్ యాంబిషన్స్ రిపోర్టు పేర్కొంది. మరోవైపు అమెరి కా కుబేరుల్లో 84 మంది పెరుగగా... చైనాలో 93 మంది తగ్గారు. అమెరికా కుబేరుల ఆస్తి మొత్తం విలువ 4.6 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.8 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. అదే చైనాలో క్షీణత కనిపించింది. ఆ దేశ కుబేరుల ఆస్తి మొత్తం 1.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 1.4 ట్రిలియన్ డాలర్లకు తగ్గింది. 2015–24లో ప్రపంచ బిలియనీర్ల సంప ద మొత్తంగా 121శాతం పెరిగింది. 6.3 ట్రిలియ న్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు చేరింది. అదే సమయంలో బిలియనీర్ల సంఖ్య 1,757 నుంచి 2,682కు పెరిగింది. భారత్‌లో గణనీయమైన పెంపుదల నమోదైనట్లు బిలియనీర్ యాంబిషన్స్ రిపోర్టు తెలిపింది. వచ్చే పదేళ్లలో బిలియనీర్ ఎంట్రప్రెన్యూర్లు మరింతగా పెరుగుతారని... నా లుగేళ్ల కింద ట చైనా ఉన్న స్థితిలో ఇప్పుడు భారత్‌లో ఉం దని పేర్కొంది. భారత్‌లో 108 గుర్తింపు కలిగిన కుటుంబ వ్యాపారాలను గుర్తించినట్లు నివేదిక వెల్లడించింది. ఈ విభాగంలోనూ భారత్ మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపింది. భారత ఆర్థిక పరివర్తనంలో కుటుంబ వ్యాపారాల పాత్ర కీలకమని పేర్కొంది. ప్రపంచ దేశాలతో పోల్చితే భారత్‌లో గుర్తింపు కలిగిన కుటుంబ వ్యాపారాలు ఎక్కువగానే ఉన్నాయని, వీటిలో చాలా వరకు తరతరాలుగా సాగుతున్నాయని నివేదిక తెలిపింది. ఫార్మా, ఎడ్‌టెక్, ఫిన్‌టెక్, ఆహార సరఫరా సంబంధిత ఎంట్రప్రెన్యూర్లు నూతన ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని తమ సర్వేలో వెల్లడైనట్లు బిలియనీర్ యాంబిషన్స్ రిపోర్టు పేర్కొంది.

# మోదీని చంపేస్తాం...

### ముంబై పోలీసులకు అందిన బెదిరింపు

**ముంబై:** ప్రధాని మోదీని చంపేస్తామంటూ ముంబై పోలీసులకు శనివారం ఓ బెదిరింపు సందేశం అందింది. రాజస్థాన్, అజ్మీర్‌కు చెందిన ఫోన్ నంబరు నుంచి ఈ సందేశం వచ్చినట్లు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసు బృందాన్ని అక్కడకు పంపినట్లు ఓ అధికారి తెలిపారు. 'తెల్లవారుజామున ట్రాఫిక్ పోలీసుల హెల్ప్ లైన్‌కు ఓ వాట్సాప్ సందేశం వచ్చింది. ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు... మోదీ లక్ష్యంగా బాంబు పేలుడుకు ప్రణాళిక రచిస్తున్నట్లు అందులో ఉంది' అని అధికారి వెల్లడించారు. నిందితుడు బహుశ మతిస్థిమితం లేని వ్యక్తి అయివుండాలి లేదంటే మద్యం మత్తులో దీనిని పంపించి ఉండాలన్న సందేహం ఉన్నట్లు చెప్పారు. అయితే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. ముంబై ట్రాఫిక్ పోలీసుల హెల్ప్‌లైన్‌కు బెదిరింపు సందేశం రావడం ఇది మొదటిసారి కాదు. గతంలోనూ సందేశాలొచ్చాయి.

# పార్టీదే తుది నిర్ణయం

### రాజకీయ వారసత్వంపై మమత



**కోల్‌కతా:** తన రాజకీయ వారసులెవరన్న దానిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతాబెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె తాజాగా ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'నా రాజకీయ వారసులెవరన్న దానిపై తణమూల్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. పార్టీ అంటే నేనొక్కదాన్నే కాదు. మా పార్టీ నేతలు, కార్యకర్తలంతా క్రమశిక్షణ కలిగిన సైనికులు. మాకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, బూత్ కార్యకర్తలు ఉన్నారు. ఇంతమంది కలిస్తేనే పార్టీ అవుతుంది. నా రాజకీయ వారసులపై పార్టీలో ఉన్నవారంతా కలిసి నిర్ణయం తీసుకుంటారు. పార్టీలోకి ఈరోజు కొత్తగా వచ్చినవారు రేపు సీనియర్లవుతారు' అని మమత వ్యాఖ్యానించారు. తణమూల్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు, జూనియర్ల మధ్య గ్రూపు తగాదాలు జరుగుతున్న వేళ మమత వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాగా, తణమూల్ కాంగ్రెస్‌లో మమత తర్వాత ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పార్టీ పగ్గాలు తీసుకుంటారని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.

# 'ఇండియా' సారథి మమత

### ప్రతిపక్షాల్లో భిన్న స్వరాలు



**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి, ఇటీవల జరిగిన హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో విపక్షాలు తర్జనభర్జన పడుతున్నాయి. ఇండియా ఐక్యసంఘటనకు ఎవరు నాయకత్వం వహిస్తారనే విషయంపై చర్చ మొదలైంది. ఇదే సమయంలో అవకాశం వస్తే ప్రతిపక్ష కూటమికి తాను సమర్థవంతంగా నాయకత్వం వహిస్తానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. దీనిపై విపక్షంలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మమతకు ఆ బాధ్యతలు అప్పగించడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మరోవైపు... ఆమెకు సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) నేతలు మద్దతు తెలుపుతున్నారు. దీంతో కూటమిలో గందరగోళ వాతావరణం నెలకొంది. 'సీఎం మమతకు కూటమి బాధ్యతలు అప్పగించేందుకు మేం పూర్తి మద్దతు తెలుపుతున్నాం. ఆమె నేతత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పశ్చిమబెంగాల్‌లో బీజేపీకి గట్టి పోటీ ఇస్తోంది. ఆ పార్టీని నిలువరించడంలో సమర్థవంతంగా పని చేస్తోంది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై నేతలంతా సమగ్ర చర్చలు జరపాలి. ఆమెకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని సమాజ్‌వాదీ పార్టీ జాతీయ ప్రతినిధి ఉదయ్‌వీర్ సింగ్ అన్నారు. 'హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో కూటమి విజయం సాధించకపోవడానికి కారణం కాంగ్రెస్సే. ఆ రాష్ట్రాల్లో ఆశించిన ఫలితాలు రాలేదు. ఆ తప్పిదాలకు బాధ్యత కూడా వారిదే' అని విరుచుకుపడ్డారు. మరోవైపు ఆర్జేడీ స్పందిస్తూ ఇండియా ఐక్యసంఘటనకు బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ సరైన రూపశిల్పి అవుతారని పేర్కొంది. 'కాంగ్రెస్ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో కూటమి భాగస్వాములకు చోటు కల్పించలేదు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ పార్టీ మిత్ర పక్షాల మాట విని ఉంటే ఫలితాలు భిన్నంగా ఉండేవి' అని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. మమతకు బాధ్యతలు అప్పగించడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. 'మమత చెప్పినట్లు ఆమె పార్టీ నడుస్తుంది. అదేవిధంగా మేము కూడా మా పార్టీ నిర్ణయాలనే పాటిస్తాం' అని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.

# మహా వికాస్ అఘాడీతో..ఎస్‌పి 'దోస్తానా కటీఫ్' !

### సమాజ్‌వాదీ పార్టీ మహారాష్ట్ర చీఫ్ అబూఅజ్మీ వెల్లడి



**ముంబయి :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) ఓటమి పాలైన తర్వాత ఆ కూటమిలోని భాగస్వామ్యపార్టీల మధ్య విభేదాలు మొదలయ్యాయి. ఎంవిఎ కూటమి నుంచి సమాజ్‌వాదీ పార్టీ వీడనున్నట్లు శనివారం మహారాష్ట్ర ఎస్‌పి శాఖ ప్రకటించింది. బాబ్రీమసీదు కూల్చివేతకు (డిసెంబర్ 6)పాల్పడిన వారికి శివసేన యుబిటి ఎంఎల్‌సి మిలింద్ నర్వేకర్ సామాజిక మాధ్యమాలలో పోస్ట్ పెట్టడమే కాకుండా ఒక దినపత్రిక అడ్వర్టైజ్ మెంట్ ద్వారా ఆయన అభినందనలు తెలియజేస్తూ, ఆ పనిచేసినందుకు తనకుగర్వంగా ఉందని శివసేన అగ్ర నేత వ్యాఖ్యానించినట్లు ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇవ్వడాన్ని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి)తీవ్రం గా ఆక్షేపించింది. ఆ చర్య వెనక ఉద్ధవ్ థాక్రే ఉన్నారని ఎస్‌పి మండిపడింది.'బాబ్రీ మసీదు కూల్చివేత పనిని ఎవరైతే చేశారో వారికి నేను కంగ్రాట్యులేషన్స్ చెబుతున్నాను' అని, శివసేన వ్యవస్థాపకులు బాల్‌థాక్రే వ్యాఖ్యానించినట్లు ఉన్న ఫోటోను అందులో ఉపయోగించారు. యుబిటి చీఫ్ సన్నిహితుడు, ఎంఎల్‌సి మిలింద్ నర్వేకర్ సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టడమే కాకుండా, ఒక దినపత్రికలో అడ్వర్టైజ్‌మెంట్ ద్వారా అభినందనలు తెలియజేయడం మహావికాస్ అఘాడీతో సమాజ్‌వాదీ తెగతెంపులు చేసుకునేంతవరకూ పరిస్థితి దారితీసింది. మహారాష్ట్ర సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) చీఫ్ అబూ అజ్మీ శనివారం ఈ విషయాన్ని సామాజికమాధ్యమం 'ఎక్స్'లో పెట్టిన పోస్ట్‌లో స్పష్టంచేశారు.మహావికాస్ అఘాడితో తెగతెంపుల విషయాన్ని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు.మహావికాస్ అఘాడీలోని ఏ ఒక్కరూ అలాంటి పోస్ట్ పెట్టినా తప్పే అవుతుంది. అటువంటప్పుడు బిజెపికి, వారికి మధ్య తేడా ఏమున్నది అని అబూ అజ్మీ ప్రశ్నించారు. ఇలా చేస్తే మేం వారితో ఎలా కలిసి ఉండాలి? అన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేసినప్పటికీ ఏ ఒక్కరూ శిక్షింపబడలేదన్నారు. అయితే కారకులను శిక్షించనప్పటికీ ప్రజ లు మర్చిపోయినా ఆ గాయాలు మాత్రం ఇంకా నయంకాలేదన్నా రు. కాంగ్రెస్ పార్టీ కూడా భాగస్వామిగా ఉండాలా? లేదా ? అనే విషయాన్ని తేల్చుకోవాలన్నారు. ఎవరైనా ఇలా మాట్లాడవచ్చా అని విలేకరుల సమావేశంలో ఎస్‌పి మహారాష్ట్ర యూనిట్ చీఫ్ అబూ అజ్మీ తెలియజేశారు. అయితే దీనిని తిప్పికొట్టిన శివసేన (యుబిటి) నేత భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ బాబ్రీ మసీదుపై తమ పార్టీ వైఖరి 1992లో ఎలా ఉన్నదో ఇప్పుడు కూడా అలాగే ఉన్నదని స్పష్టం చేశారు. 31సంవత్సరాల తర్వాత శివసేన (యుబిటి) పట్ల సమాజ్‌వాదీ పార్టీకి ఈ వైఖరి గుర్తుకొచ్చిందా అని భాస్కర్ జాదవ్ ప్రశ్నించారు. బహుశా సమాజ్‌వాదీ పార్టీ అధికార కూటమి వైపు వెళ్లాలనుకుంటుందేమో అని భాస్కర్ జాదవ్ వ్యాఖ్యానించారు.సమాజ్‌వాదీ పార్టీ మహారాష్ట్ర చీఫ్ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ నాయకుడు నితిన్ రౌత్ మాట్లాడుతూ మహావికాస్ అఘాడీ నుంచి వైదొలగుతామని అబూ అజ్మీ చేసిన ప్రకటనను చూశామని, సమాజ్‌వాదీ పార్టీతో వారి నిర్ణయం గురించి చర్చించి, వారి సమస్య ఏమిటన్నదానిపై ఒక అవగాహనకు వస్తామని రౌతు చెప్పారు.

# హోంశాఖ కోసం షిండే పట్టు



**ముంబై:** మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై కొంతకాలంగా నెల కొన్న ప్రతిష్టంభన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేశారు. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లకు డిప్యూటీ సీఎం హోదా కల్పించారు. కాగా మహాయుతిలో మంత్రిత్వశాఖల కేటాయింపుపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో షిండేకు సన్నిహితుడిగా పేరున్న ఎన్సీపీ ఎమ్మెల్యే భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో కొత్తగా ఏర్పాటైన మహాయుతి ప్రభుత్వంలో తనకు హోంశాఖ అప్పగించాలని మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే డిమాండ్ చేశారని శివసేన ఎమ్మెల్యే భరత్ గోగవాలే చెప్పారు. ఏక్‌నాథ్ షిండే సీఎంగా ఉన్న సమయంలో ప్రస్తుత సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు హోంశాఖ అప్పగించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు ముందే డిసెంబరు 1116 మధ్య కేబినెట్ విస్తరణ ఉంటుందని వెల్లడించారు. నాగపూర్‌లో డిసెంబర్ 16న శాసన సభ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. గత మహాయుతి ప్రభుత్వంలో శివసేనకు ఉన్న శాఖలను మార్చేందుకు కూటమిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని మరో శివసేన ఎమ్మెల్యే ఆరోపించారు. కాగా షిండే నేతత్వంలోని ప్రభుత్వంలో మాదిరిగానే ఎన్సీపీ తమ దగ్గరున్న ఆర్థికశాఖను, బీజేపీ హోంశాఖ నిలబెట్టుకునే అవకాశాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. శివసేనకు పట్టణాభివద్ధి, రెవెన్యూ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం. 288 శాసనసభ స్థానాలు ఉన్న మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ తర్వాత ప్రభుత్వం ఏర్పాటుపై కూటమిలో ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపుపై బీజేపీ, శివసేన, ఎన్సీపీ మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించని ఏక్‌నాథ్ షిండే హోంశాఖ కేటాయించాలని పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి.

# ప్రజల భద్రతపై దృష్టి పెట్టండి

### కేంద్ర ప్రభుత్వానికి ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సూచన

**న్యూఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఢిల్లీ శాంతిభద్రతలపై కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ శనివారం మండిపడ్డారు. ఈ సమస్యను రాజకీయం చేయకుండా, ప్రజల భద్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఢిల్లీ పోలీసులను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నియంత్రిస్తున్న విషయం విదితమే. కాగా, మార్నింగ్ వాక్‌లో వ్యాపారవేత్తపై కాల్పులు జరపడం, పంచశీల్ ఎన్‌క్లేవ్‌లో సీనియర్ సిటిజన్ హత్య, దోపిడీ కాల్స్ పెరగడం వంటి వరుస హింసాత్మక సంఘటనలపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. శాంతి భద్రతలు దెబ్బతిన్నాయి. సీనియర్ సిటిజన్లు భయపడుతున్నారు. మహిళలకు భద్రత కరువైంది. గ్యాంగ్ వార్‌లు జరుగుతున్నాయి. ఢిల్లీ నలుమూలల్లో డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయి. ఢిల్లీ పోలీసులు ఎక్కడ ఉన్నారు? హోం మంత్రి ఎక్కడ ఉన్నారు? అని కేజ్రీవాల్ నిలదీశారు. కొన్ని నేరాల వెనుక రోహింగ్యాల హస్తం ఉందన్న బిజెపి ఆరోపణలపై కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'వారు రోహింగ్యాలైతే మయన్మార్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో హోంమంత్రి ఎందుకు అడ్డుకోలేదు.. ఒకవేళ ఢిల్లీలో అడుగుపెట్టినా ఎందుకు అడ్డుకోలేదు అని ప్రశ్నించారు. ఢిల్లీ పోలీసులు ఈ అంశాన్ని రాజకీయం చేసే బదులు ఢిల్లీ ప్రజల భద్రతపై దృష్టి పెట్టాలని హితువు పలికారు. వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలకు పాల్పడుతున్నాయి. ఆప్ వరుసగా మూడోసారి అధికారం కోసం పోటీ పడుతుండగా, నగరంలో అధికారాన్ని కాపాడుకోవడంలో విఫలమైన 25 ఏళ్ల పరంపరను బద్దలు కొట్టాలని బిజెపి కృతనిశ్చయంతో ఉంది.



## బినామీ కేసులో అజిత్ పవార్‌కు క్లీన్‌చిట్



**ముంబై:** మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి అజిత్ పవార్‌కు బినామీ ఆస్తుల వ్యవహారంలో ఊరట లభించింది. 2021లో ఐటీ శాఖ సీజ్ చేసిన వెయ్యి కోట్లు విలువ చేసే ఆస్తులకు క్లి యరెన్స్ లభించింది. జరందేశ్వర్ చక్కెర మి ల్లు వ్యవహారంలో అజిత్ పవార్‌కు ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ క్లీన్ చిట్ ఇచ్చింది. అజిత్ పవార్‌పై ఆరోపణలను రుజువు చేసేందుకు తగిన ఆధారాలు లేవని పేర్కొంది. పవార్‌తో పాటు ఇతరులపై ఆరోపణలను కొట్టివేస్తూ తాజా ఉత్తర్వులు జారీచేసింది. ఐటీ, ఈడీ దాడులను ఎదుర్కొన్న అజిత్ పవార్... శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సీపీతో ఆయన వేరుపడ్డారు. బీజేపీ నేతృత్వ మహారాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామి అయ్యారు. ఐటీ అప్పిలేట్ ట్రిబ్యునల్ క్లీన్‌చిట్ ఇవ్వడంపై అజిత్ పవార్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ హర్షం వ్యక్తంచేశారు. 'నేను ఏడాదిన్నర కిందట బీజేపీతో చెయ్యి కలిపాను. ఆరోపణలను అన్నివేళలా గుడ్డిగా ఒప్పుకోలేం. అప్పీలు చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది' అని ఆయనన్నారు. చక్కెర మిల్లు కేసు దర్యాప్తులో బినామీ యజమానిగా అజిత్ పవార్‌కు చెందిన వెయ్యి కోట్లు విలువ చేసే ఆస్తులను ఐటీ అధికారులు సీజ్ చేశారు. గతంలో ఎంఎస్‌సీబీ కుంభకోణం, మనీలాండరింగ్ కేసులో ఈడీ కూడా ఈ ఆస్తులను అటాచ్ చేసింది. తాజాగా ఐటీ అప్పిలేట్ ట్రిబ్యునల్ నుంచి అజిత్ పవార్‌కు క్లీన్‌చిట్ లభించింది.

### మహారాష్ట్ర ఎమ్మెల్యేలుగా

# ఫడ్నవీస్, ఏక్‌నాథ్, అజిత్ ప్రమాణం

### ప్రమాణస్వీకారాన్ని బహిష్కరించిన 'ఎంవిఎ'



**ముంబయి :** మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్, ఉపముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్‌పవార్ ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజుల తర్వాత శనివారం నాడు శాసనసభలో శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఒక వైపు వారు ప్రమాణస్వీకార ం చేస్తుండగా మరోవైపు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) ఈ కార్యక్రమాన్ని బహిష్కరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఇవిఎం)ను దుర్వినియోగం చేశారని నిరసిస్తూ మహాకూటమి భాగస్వామ్య పార్టీల శాసనసభ్యులు ప్రమాణస్వీకారోత్సవాన్ని బహిష్కరించారు. నూతనంగా ఎన్నికైన మహారాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీలో మూడు రోజుల ప్రత్యేక సమావేశాలలో భాగంగా మొదటి రోజైన శనివారం నాడు ప్రతిపక్ష సభ్యులు ప్రమాణం చేసేందుకు తిరస్కరించడంతో సభలో గందరగోళం నెలకొంది. అధికార మహాయుతి భారీ అనుకూల తీర్పును ఇవ్వడం నమ్మశక్యంగా లేదని, ఇదంతా ఇవిఎంల దుర్వినియోగం పనే అని అనుమానాలు, ప్రశ్నలు లేవనెత్తారు. దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే, అజిత్‌పవార్‌ను ప్రొటెమ్ అసెంబ్లీ స్పీకర్ కాళిదాస్ కొలాంబ్కర్ ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయించిన కొద్దిసేపటి తర్వాత ఉదయం 11గంటలకు శాసనసభలో ప్రొసీడింగ్స్ మొదలయ్యాయి. వారికి ముందు చైన్‌సుఖ్ సంచేటి, జయ్‌కుమార్ రావల్ (ఇరువురూ బిజెపి సభ్యులు), మాణిక్‌రావు కోకటే (ఎన్‌సిపి), ఆశీష్ జైస్వాల్ (శివసేన) సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర గవర్నర్ సిపి.రాధాకృష్ణన్ వారిని ప్రొటెమ్ స్పీకర్ ప్యానెల్‌లో సభ్యులుగా నియమించిన నేపథ్యంలో వారి ప్రమాణస్వీకారం తొలుత జరిగింది. దీంతో చైన్‌సుఖ్ సంచేటి, జయ్‌కుమార్ రావల్ శనివారం నాడు తొలుత ప్రమాణం చేసిన ఎమ్మెల్యేలు అయ్యారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నాగ్‌పూర్ సౌత్‌వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ ఆరవసారి సభ్యుడిగా అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసినవారయ్యారు. డిప్యూటీ సిఎం అజిత్ పవార్ బారామతి అసెంబ్లీ స్థానానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆయన 1991లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం విధాన్ భవన్ ప్రాంగణంలో శివసేన (యుబిటి)నాయకుడు ఆదిత్య థాకరే మాట్లాడుతూ మొదటి రోజు మహావికాస్ అఘాడీ సభ్యులు ప్రమాణం చేయకూడదని నిర్ణయించుకున్నాం. భారీ మెజార్టీతో ప్రభుత్వం అధికారంలోకి వస్తే అక్కడ సెలబ్రేషన్స్ జరగాలి. కానీ ప్రజల తీర్పు ద్వారా కాకుండా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఇవిఎం), భారత ఎన్నికల సంఘం(ఇసిఐ) సహాయంతో వారు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. మహారాష్ట్రలోని సోలాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మర్కడ్‌వాడీ గ్రామంలో ఎప్పుడైతే మాక్‌పోల్ ఉపయోగించే బ్యాలెట్ పేపర్లకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసనలు తెలుపుతుండగా ప్రభుత్వం కర్ఫ్యూ విధించడం, అరెస్టులకు పాల్పడటాన్ని బట్టే అర్థం చేసుకోవాలని ఆదిత్య థాకరే చెప్పారు. ప్రజల మనస్సులో సందేహాలు ఉంటే మేం ప్రమాణస్వీకారం చేయాలని ఎలా అనుకుంటాం అని ఆయన తెలియజేశారు. బిజెపి సారథ్యంలో మహాయుతి కూటమి తరపున జట్టుకట్టిన ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) మహారాష్ట్రలో అధికారాన్ని నిలబెట్టుకుంది. 288అసెంబ్లీ స్థానాలకు గాను, బిజెపి 132స్థానాలు, శివసేన 57స్థానాలు, ఎన్‌సిపి 41సీట్లలో గెలుపొందాయి. మహావికాస్ అఘాడీ 46సీట్లలో విజయం సాధించింది. ఎంవిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న శివసేన (యుబిటి) 20స్థానాలలో విజయం సాధించగా, కాంగ్రెస్ 16స్థానాలలో, ఎన్‌సిపి(ఎస్‌పి) 10స్థానాలను గెలుచుకున్నాయి.

# మా మధ్య ఎలాంటి ఒప్పందాలు లేవు: డికే

**బెంగళూరు:** సీఎం సిద్ధమరాయమ్యకు తనకు మధ్య అధికారాన్ని పంచుకునేలా ఒప్పందం జరగలేదని, ఎలాంటి ఫార్ములా లేదని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. అయితే తమ మధ్య రాజకీయపరమైన అవగాహన ఉన్నట్లు చెప్పారు. 'మా మాధ్య ఒప్పందం జరగలేదు. ఎలాంటి ఫార్ములా లేదు. రాజకీయ అవగాహనతో పనిచేస్తున్నాం. దీని గురించి పార్టీలో ఎవరూ మాట్లాడొద్దు' అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కూడా అయిన డీకే శివ అన్నారు. తానెప్పుడు ఫార్ములా లేదా ఒప్పందం గురించి మాట్లాడలేదని చెప్పారు. తామిద్దరం రాజకీయపరమైన అవగాహనతో పనిచేస్తున్నట్లు జాతీయ మీడియాకు చెప్పినట్లు శనివారం విలేకరులతో మాట్లాడిన ఆయన న్నారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పిందే చివరి మాట... ఇక దీనిపై చర్చ రాకూడదని డీకే శివ అన్నారు. అధికారంలోకి రాక ముందే తమ మధ్య అవగాహన కుదిరినట్లు ఓ వార్తా ఛానల్‌తో శివకుమార్ బుధవారం చెప్పడం చర్చకు దారితీసింది. అలాంటిదేమీ లేదంటూ సిద్దరామయ్య ఇప్పటికే దీనిపై స్పష్టతిచ్చారు.

# అత్యాచారం కేసులో నటుడి అరెస్టు... వెంటనే బెయిల్



**తిరువనంతపురం:** అత్యాచార కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మలయా ళ నటుడు సిద్ధిఖీని పోలీసులు అరెస్టు చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే ఆయనకు బెయిల్ లభించింది. ఈ కేసు విచారణ నిమిత్తం ఆయన దర్యాప్తు సంస్థ ఎదుట హాజరయ్యారు. అనంతరం ఆ నటుడిని పోలీసులు అరెస్టు చేశా రు. ఆ తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపర్చారు. అక్కడ ఆ యనకు బెయిల్ లభించడంతో సిద్ధిఖీ విడుదలయ్యారు. నవంబర్‌లో సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ గడువు ముగియడంతో సిద్ధిఖీని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ సినిమా పరిశ్రమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మలయాళ సినీ రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులపై జస్టిస్ హేమ కమిటీ సిద్ధం చేసిన నివేదిక ఆ పరిశ్రమను కుదిపేస్తోంది. దర్శక నిర్మాతలను ఉద్దేశించి కొంతమంది నటీమణులు ఆరోపణలు చేస్తున్నారు.

**CHANGE OF NAME**

**I, PANDUGA RAJESH,** S/o. Panduga Pentaiah, H.No. 3-84, Gundampally Village, Dilawarpur Mandal, Nirmal District. My old name is **Rajesh S/o Pentaiah.** Changed My New Name as " **Panduga Rajesh S/o Panduga Pentaiah.**

**డాక్యుమెంట్స్ పోయినవి**

నేను, **జమ్మ కవిత, భర్త: రాము,** గ్రామం: ఆదిభట్ల, మండలం: ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా. తెలంగాణ రాష్ట్రం. **ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్: 5560/2020,** బస్‌లో యాచారం నుండి ఆదిబట్లకు వెళ్లే మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైన దొరికినచో వారు ఈ ఫోన్ నెంబర్: 9390350094కు సమాచారం అందించి ఇవ్వగలరు.

**ఇట్లు: జమ్మ కవిత, ఆదిబట్ల గ్రామం**

## ప్రజా సమస్యలపై ప్రస్తావిస్తా

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపలి:ఈ నెల9నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తావిస్తానని కొత్తగూడెం శా సనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2లక్షలలోపు రైతు రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరతానని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్‌కార్డుల జారీ, సన్న బియ్యం పథకం ప్రస్తావిస్తానని, అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రస్తావిస్తానని తెలిపారు. ఇతర ప్రధాన అంశాలను వాయిదా తీర్మానం ప్రవేశపెట్టి ప్రశ్నించనున్నట్లు తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజాపాలన ధ్యేయం



ప్రజాపక్షం/బూర్గంపాడు:అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజాపాలన ధ్యేయమని పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నాయని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరను బోనస్‌గా రైతుల ఖాతాలలో ధాన్యం అమ్మిన వెంటనే రెండు రోజులలో జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవానికి అందించాలనే ఉద్దేశంతో సిఎం రేవంత్‌రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మొదటి దఫాలో ప్రతి నియోజకవర్గానికి 3500 కేటాయించారని పేర్కొన్నారు. అనంతరం బ్యాంక్ లింకేజీ ద్వారా మహిళలకు 6.77కోట్లు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం 30 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ముజాహిద్, ఎంపిడిఒ జమలారెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, సిడిపిఒ , ఎపిఎం నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, మహిళా సమాఖ్య మహిళలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

**అంగన్వాడీ విద్యార్థులకు దుస్తులు పంపిణీ**

తాళ్లగొమ్మూరు రైతు వేదిన నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఒ రేవతి అధ్యక్షతన ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు దుస్తులను శనివారం పంపిణీ చేశారు. అదే విధంగా బూర్గంపాడు, అశ్వాపురం మండలాలకు చెందిన ఆరుగురు దివ్యాంగులకు 100శాతం సబ్సిడీతో ఈఆర్ఎస్ స్కీం ద్వారా రూ 50వేల విలువ గల ఆరు చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎసిడిపిఒ జ్యోతి, సూపర్వైజర్లు సక్కుబాయి, ధనలక్ష్మీ , ర మాదేవి, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో పోటు సంస్మరణసభ

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: ఖమ్మంరూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో గలఏఐటియుసి ఆటో యూనియన్ అడ్డాలో పోటు ప్రసాద్ సంస్మరణ సభను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐశాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, సిపిఐ నాయకులు దండి రంగారావు, మేళ్లచెర్వు రవి, గుండె శ్రవణ్‌కుమార్, ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు శ్రీను, బద్దెల మల్లయ్య, పొన్నెకంటి చక్రవర్తి, ఆరెంపుల సతీష్, మేళ్లచెర్వు గురవయ్య, ఏపూరి పెద్ద గోపీ, ఏర్పుల మురళి, కొండం మహేష్, పెదపాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ మృతి పేదల పోరాటాలకు తీరని లోటు

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/చింతకాని:అమరజీవి పోటు ప్రసాద్ మృతి ఖమ్మం జిల్లా రాజకియాలకు ముఖ్యంగా పేదల పోరాటాలకు తీరని లోని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. శనివారం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో జరిగిన పోటు ప్రసాద్ సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న చరిత్ర కలిగిన కుటుంబంలో పుట్టిన ప్రసాద్ ఖమ్మం జిల్లాకు వచ్చి విద్యార్థి నాయకుడిగా,కార్మిక నేతగా ఎదిగి సిపిఐ జిల్లా భాధ్యతలు నిర్వర్తిస్తూ ఆదర్శ కమ్యునిస్టు గా జీవించాడని కొనియాడారు. వారి యావత్ కుటుబం కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ అందకి ఆదర్శంగా నిలిచారన్నారు.2007 భూపోరాటాల సందర్భంగా పోటు నిర్వహించిన పాత్ర చిరస్థాయిగా ఉంటుందన్నారు. ఆదివారం ఖమ్మం లో జరగనున్న పోటు ప్రసాద్ సంస్మరణలో సభలో ప్రతికార్యకర్త నాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్ర బాబు ,పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు నాయకులు పదిమల వెంకటనరసయ్య,వజీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంట్యాల సైదేశ్వరరావు మృతికి నివాళి

ప్రజాపక్షం /చింతకాని:బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెంట్యాల సైదేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటని బిఆర్ఎస్ నేత మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు పేర్కొన్నారు.ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన సీనియర్ బారాస నాయకులు పెంట్యాల సైదేశ్వరరావు అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతిచెందారు.ఆయన మరణవార్త తెలుసుకున్న కొండబాల ప్రొద్దుటూరు చేరుకొని సైదేశ్వరరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సైదేశ్వరరావుతో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేస్కున్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు,బారాస మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య,మాజీ వైస్ఎంపీపీ గురిజాల హనుమంత రావు,పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, నాయకులు మంకెన రమేష్,గడ్డం శ్రీను,వేముల నర్సయ్య,చాట్ల సురేష్,చాట్ల భగవాన్,తదితరులు ఉన్నారు.

## మడుపల్లిలో బోధ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ప్రజాపక్షం/ మధిర : మధిర టౌన్ పరిధిలోని మడుపల్లి గ్రామంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భోద వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. శనివారం గ్రామంలోని బిసికాలనీ, ఎస్సీకాలనీ, జనరల్ ఏరియాలో మూడువందల మందికి రక్త శాంపిల్స్ సేకరించి ఖమ్మంలోని టిహబ్‌కు తరలించారు. ఈసందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ పృధ్వీరాజ్, డాక్టర్ దివ్యశృతి మాట్లాడుతూ బోధకాల వ్యాధి లక్షణాలు ఉన్న వారికి వైద్యాధికారులతో హెల్త్ చెకప్‌లు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, ఈ ప్రాంతంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి తగిన మందులు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం డి.లీల, హెల్త్ అసిస్టెంట్‌లు గుర్రం శ్రీనివాస్‌రావు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం

-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



ప్రజాపక్షం/బూర్గంపాడు: గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నందున 10 వ తరగతి వరకు చదివి పై చదువుల చదవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలతో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం కృష్ణసాగర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు పదో తరగతి వరకు చదివి ఇంటర్ చదవకుండా పాలిటెక్నిక్ కోర్సు చేయడానికి సరియైన పాలిటెక్నిక్ మన జిల్లాలో లేనందున పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషి వలన ఇక్కడ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయిందని, కానీ ప్రస్తుతం ఈ కళాశాల మణుగూరులో నడుస్తుందని, ఇక్కడ కళాశాల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ భూమి 10 ఎకరాల అవసరం ఉన్నందున రెవెన్యూ వారితో సర్వే చేయించగా 10 ఎకరాల స్థలం ఒక దగ్గర దొరకలేదని అందువలన కళాశాల నిర్మాణానికి జ్యాపం జరిగిందన్నారు. ప్రస్తుతం గురుకులం కళాశాల దగ్గర ఉన్న సిబ్బంది నివాస గృహాలు పురాతనమైన కూలిపోయే స్థితిలో ఉన్నందున వాటిని పూర్తి స్థాయిలో కూలగొట్టి సిబ్బంది క్వార్టర్స్‌ను వేరే దగ్గర నిర్మాణం చేపట్టి ఇక్కడ ఉన్న పది ఎకరాల ప్రభుత్వ భూమిలో అన్ని రకాల సౌకర్యాలతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు అతి త్వరలో చేపట్టి నిర్మాణం పూర్తి కాగానే మణుగూరులో ఉన్న కళాశాలను ఇక్కడకు షిఫ్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గురుకుల కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారము అందుతున్నది లేనిది తెలుసుకున్నారు. విద్యార్థుల యొక్క ఆట తీరును గమనించి అన్ని రకాల క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలను అందజేస్తానని, విద్యార్థులు ఇష్టమైన క్రీడలలో పాల్గొని పథకాలు సాధించి కళాశాలకు , జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని అన్నారు. ఈకార్యక్రమంలో సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ మునినాయక్, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సిబిఐ అధికారుల పేరుతో డిజిటల్ అరెస్టు

* మీ అకౌంట్‌కి హవాలా డబ్బు వచ్చిందంటూ బెదిరింపు
* జైలుకెళ్లకుండా ఉండాలంటే రూ.15లక్షలు చెల్లించాలని వార్నింగ్
* రూ.15లక్షలను కొట్టేసిన నేరగాళ్లు
* ఎస్‌బిఐ బ్యాంకు నుండి బంధన్ బ్యాంకు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేసిన బాధితులు,పోలీసులకు ఫిర్యాదు



ప్రజాపక్షం/వైరా:వైరాలో విశ్రాంత ఉద్యోగికి ఢిల్లీ నుంచి సిబిఐ అధికారులు మాట్లాడుతున్నామంటూ ఫోన్ కాల్ రావడం జరిగింది. నీ అకౌంట్‌కి పెద్ద ఎత్తున అవాలా డబ్బు వచ్చిందని అది ఏ విధంగా వచ్చింది. ఢిల్లీలో నీకు అకౌంటు ఉందని మేము సిబిఐ అధికారులమంటూ విశ్రాంతి ఉద్యోగి ఊటుకూరి నర్సింహారావుకు బెదిరింపు రావడం జరిగింది. దీంతో ఊటుకూరి నర్సింహారావు సార్ నాకు ఎలాంటి అకౌంట్ లేదు. ఢిల్లీలో ఎలాంటి డబ్బులు రాలేదు అని చెప్పిన వినకుండా నీ పేరు మీద నీ ఆధార్ నెంబర్‌తో ఇక్కడ కోట్ల రూపాయలు అవాలో డబ్బు వచ్చినట్టు చూపెడుతుందని నువ్వు జైలుకెళ్లే నాలుగైదు సవత్సరాలు వరకు బయటకు రావడం కుదరదని నిన్ను వచ్చి అరెస్ట్ చేస్తామని తెలిపారు. దీంతో ఉక్కిరిబిక్కిరి అయిన ఊటుకూరు నర్సింహారావు ఏం చేయాలో ఆలోచించలేని పరిస్థితిలో ఉండగానే నీకు మేము ఒక ఛాన్స్ ఇస్తున్నాం రూ.15లక్షలు నువ్వు మా అకౌంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేసే నిన్ను అరెస్ట్ చేయకుండా ఉంటామని చెప్పారు. ఎవరిని ఆ చరించిన ఏమైతుంది అని భయపడ్డా విశ్రాంతి ఉద్యోగం ఊటురుకూరు నర్సింహారావు శనివారం వైరాలో ఎస్‌బిఐ బ్యాంకు నుండి వారు చెప్పిన బంధన్ బ్యాంకుకు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేశాడు. తర్వాత విషయం తెలుసుకున్న బంధువులు నర్సింహారావుని తీసుకొని వెళ్లి పోలీసులకు పిర్యాదు చేయడంతో పాటు సైబర్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. వైరా మున్సిపాలిటీ 13వ వార్డు పెట్రోల్ బంకు సమీపంలో విశ్రాంత ఉద్యోగి ఊటుకూరి నర్సింహారావు ఉంటున్నారు. వాట్సప్ కాలుతో శుక్రవారం వారు మా ట్లాడటం జరిగిదని, పదేపదే ఫోన్ కాల్స్‌తో ఉక్కిరిబిక్కిరి చేశారని ఏం జరిగిందో తెలియక భయభ్రాంతులకు గురైనేను డబ్బులు కొట్టడం జరిగిందని ఊటుకూరు నరసరావు తెలిపాడు.

## దరఖాస్తు దారుడి వివరాల గోప్యతే ప్రధానం

ఎంపిడిఒ ఎస్ కె సిలార్ సాహెబ్



ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుడి వివరాలు సేకరణలో పారదర్శకంగా అతని వివరాలు గోప్యంగా ఉంచదం అత్యంత ముఖ్యమని ఎంపిడిఒ ఎస్‌కే సిలార్ సాహెబ్ అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు సర్వే నిమిత్తం ప్రభుత్వం నిర్దేశించిన మొబైల్ యాప్ నందు దరఖాస్తుల విచారణకు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని 40 గ్రామ పంచాయతీలలో మొత్తం 1661 ఇండ్ల దరఖాస్తులు వచ్చాయని దీనిలో ముఖ్యంగా నిరుపేదలు పూరి గుడిసెలు సొంత స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తు వివరాలు పకడ్బందీగా సేకరించి గోప్యంగా ఉంచాలని మొబైల్ యాప్ లో ప్రతిదీ ఆన్లైన్ చేయాలని ఆయన తెలిపారు. కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ గురించి ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.వి రామకృష్ణ, ఎంపిఒ సూర్యనారాయణ, ఎపిఎం అలివేలు మంగ, ఎపిఒ నరసింహారావు, ఐకెపి సిసిలు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామ సమస్యలు మున్సిపల్ అధికారులకు పట్టవా..?

* సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య



ప్రజాపక్షం/మణుగూరు:అన్నారం గ్రామ సమస్యలు మున్సిపల్ కమిషనర్ కు పట్టదా అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య ప్రశ్నించారు. అన్నారు గ్రామంలో భాస్కర్ అధ్యక్షతన శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బి అయోధ్య మాట్లాడుతూ అన్నారం గ్రామంలో గ్రామస్తులు కనీసం మంచినీరు తాగే పరిస్థితి లేదని, మంచినీటి పైప్ లైన్ పైన సైడ్ కాలవలు కట్టారని ,కింద సెలములు లాగా (గోతులు) తోముకొని దాంట్లో నుండి మంచినీళ్లు పట్టుకునే పరిస్థితి నెలకొందని, ఈ రోజు ఎస్‌సి,ఎస్‌టిగ్రామాలకు కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా దళితులు ఉన్న ఈ గ్రామానికి కనీసం మంచినీరు కూడా లేవని, సైడ్ కాలవలు చెత్త చెదారం పేరుకుపోయి అస్తవ్యస్తంగా ఉందని, మంచినీళ్ల పైపులైను కూడా సరిగా లేవని, గోదావరికి రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న ఈ గ్రామానికి, గోదావరి మంచినీళ్లు అందే పరిస్థితి లేదని, ఇదెక్కడ విడ్డూరమని వారు ప్రశ్నించారు. సంబంధిత మునిసిపల్ శాఖ కనీసం కాలువలు శుభ్రం చేసే పరిస్థితి లేదని, సైడ్ కాలవలు కడితే నీరు ఎక్కడ నీరు అక్కడ ఇళ్ళ ముందు ఆగిపోతున్నాయని, ఊరు మధ్యలో ఉన్న బావిలో కుక్క బడి చనిపోయిందని ఆ నీరు ఎత్తేసి పరిస్థితి కూడా లేదని, బావి చుట్టూ పెద్ద పొదలు పెరిగిపోయి, పాములు సంచరించే విధంగా ఉందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న అధికారులు ఈ గ్రామాన్ని ఎందుకు పట్టించుకోవడంలేదని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామంలో మంచినీటి పైప్‌లైన్ వేయాలని సైడ్ కాలువల్లో నీరు పోయే విధంగా చూడాలని ఊరు మధ్యలో ఉన్న బావిలో నీరు ఎత్తిపోసి క్లోరినేషన్ చేసి మంచినీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని, బావిచుట్టుపక్కన ఉన్నటువంటి చెత్తను శుభ్రం చేసి కాలువలు శుభ్రపరచాలని, అక్కడక్కడ పోయిన వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా వాడవాడల పార్టీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు తోట రమేష్, గంటా భాస్కర్, గంట నరసింహారావు, అరుణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. తొమ్మిది మంది కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

## పెన్షనర్ల సమస్యల సదస్సు

పెన్షన్‌దారుల సంఘం అధ్యక్షుడు పరిశ పుల్లయ్య

ప్రజాపక్షం/ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు నేడు ఖమ్మంజిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పెన్షనర్ల సదస్సు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. జిల్లా పరిషత్ విశ్రాంత మందిరంలో జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు ప్రధాన వక్తగా, ప్రధాన కార్యదర్శిగా ఎం వి నర్సింగరావు, ఆర్థిక కార్యదర్శిగా బి. నర్సయ్య, ఉపాధ్యక్షులుగా వి. రామనోహర్ లు వక్తలుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. సమస్యల వలయంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తల్లడిల్లుతున్నారన్నారు. ముఖ్యంగా నాలుగు విడతల డిఏ, డిఆర్ మంజూరు కావాలని పెన్షనర్లు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో వివిధ శాఖల్లో, వివిధ క్యాడర్లలో ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని పుల్లయ్య కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమాళ్ల సత్యనారాయణ, నాయకులు రాయల రవికుమార్, పమిడిమర్రి వీరభద్రరావు, ఐవి భాస్కరాచారి, జబ్బార్ పాల్గొన్నారు.

## ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

తమ్మినేని వీరభద్రం




ప్రజాపక్షం/ మధిర:ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం మండల పరిధిలోని మల్లారం గ్రామంలో జరిగిన సిపిఎం మధిర డివిజన్ 19వ మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం తప్ప ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కరించే ప్రయత్నం జరగడంలేదన్నారు. ప్రజల్లో తమ సమస్యల పట్ల చర్చించుకుని పోరాటం చేయటం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించేది కమ్యూనిస్టులు మాత్రమేనని, రోజురోజుకు ప్రజల్లో ఎర్రజెండాకు ఆదరణ పెరుగుతోందన్నారు. ప్రభుత్వం రైతులందరికీ ఉత్తుత్తి రుణమాఫీ కాదు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు హామీలను మరచి పనిచేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఎర్రజెండా ఉద్యమిస్తుందని, కార్మిక, యువత రైతాంగా మహిళా సమస్యలపై ఉద్యమాలకు సిపిఎం పార్టీ శ్రీకారం చుట్టిందిందన్నారు. రానున్న కాలంలో కమ్యూనిస్టులపై మరింత బాధ్యత పెరుగుతుందని, అందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మధిర డివిజన్ నూతన కమిటీ ఎన్నుకోగా డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు శీలం నర్సింహారావు, మండల కార్యదర్శి మందా సైదులు, డివిజన్ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రూ. 4.84 కోట్లతో అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు

ఎంఎల్ఏ మట్టా రాగమయి

ప్రజాపక్షం/పెనుబల్లి:మండలంలో శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి పలు గ్రామాలలో సిసి రోడ్లు రెండు కోట్ల 84 లక్షలు, రెండు కోట్ల రూపాయలు బిటి రోడ్లకు రామచంద్ర బంజర్, వి.ఎం. బంజర్, పెనుబల్లి, ఎడ్లబంజర్, కుప్పెనకుంట్ల, చింతగూడెం, గణేష్‌పాడు, లంకాసాగర్ గ్రామాలలో సీసీ రోడ్లు, బిటి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పెనుబల్లి గ్రామంలో పల్లె దవాఖాన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఏడాది కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన పథకాలు గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామ, పట్టణాల్లో మహిళలకు అందుతున్న ఉచిత బస్సు, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్ పథకం గురించి గ్రామ మహిళలకు తెలియజేసారు. గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన గ్రామ అభివృద్ధి ని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని, త్వరలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అన్నపూర్ణ, తహశీల్దార్ ప్రతాప్, కల్లూరు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి రామారావు,మిట్టపల్లి కిరణ్, గూడూరు మాధవ రెడ్డి, బుక్కా కృష్ణవేణి, వంగా దామోదర్, కరీముల్లా, యడ్ల వెంకటేశ్వరరావు, దొంతు మాధవ, గోదా చెన్నారావు పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ ధ్యేయం

* మహిళా సంఘాలకు రూ.18530000 చెక్కును అందించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్
* ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
* జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల పరిశీలన
* వైరా మున్సిపాలిటీలో సిసి రోడ్లకు శంకుస్థాపన







ప్రజాపక్షం/వైరా:ఇందిరమ్మ రాజ్యంలో మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ ధ్యేయమని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన జరిగిన వైరా మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘాలకు, స్ట్రీట్ వెండర్‌లకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మహిళా సంఘాలకు ఒక రూ.18530000ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక చేయూతతో బలపడి అభివృద్ధి చెందాలని ప్రభుత్వం మహిళల కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉచిత బస్సు, గ్యాస్ రాయితీ, కళ్యానలక్ష్మి తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు మహిళలకు ఇందిరమ్మ రాజ్యంలో అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.100కోట్ల నిధులు రానున్నాయని, ఆ రూ.100కోట్ల నిధులతో మున్సిపాలిటీ సుందరంగా తయారవుతుందని అన్నారు. వైరా సొసైటీ అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సమస్యలు వివరించి రూ.100కోట్ల నిధులు కావాలని అడగడం జరిగిందని, త్వరలో ఆ నిధులు అవనున్నాయని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పాలన కొనసాగుతుందని రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పరిపాలన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కమీషనర్ చింతా వేణు, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కౌన్సిలర్లు ,మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, సూరంపల్లి రామారావు, ఫనితి సైదులు, రమేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**సిసి రోడ్లకు శంకుస్థాపన:**వైరా మండలంలో శనివారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ తాటిపూడి, రెబ్బవరం, గొల్లపూడి, గొల్లెనపాడు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు సిసి రోడ్లనిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గొల్లపూడి, గొల్లెనపాడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన వచ్చిన తర్వాత అభివృద్ధి ఆకాంక్ష ధ్యేయంగాప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రైతులకు రుణమాఫీ చేసి వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. విద్యా రంగ వ్యవస్థకు పెద్ద పీఠ వేస్తూ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రివర్గం పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు ప్రభుత్వం తెస్తుందని ఆయన తెలిపారు. వైరా మున్సిపాలిటీలో సిసి రోడ్లకు శంకుస్థాపన, వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి, మూడు, నాలుగు, 14 వార్డుల్లో శనివారం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పలు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, దాసరి దానియేలు, మచ్చా బుజ్జి, పొదిలి హరినాథ్, ఫణితి సైదులు, కట్ల సంతోష్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్, మేడూరి రామారావు, నంబూరి కనకదుర్గ, జవ్వాజి నాగరాజు, సత్యానందం, పమ్మి అశోక్, నాగరాజు, సాదం రామారావు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే నాలక్ష్యం

## ప్రజల ఆశీర్వాదంతో గెలిచి రూ.500 కోట్ల అభివృద్ధి పనులు చేశాం

### ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మీరు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఈ ఏడాది కాలంలో నియోజకవర్గంలో సుమారు 500 కోట్ల అభివృద్ధి పనులు చేయడం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి7 డిసెంబర్ కు సరిగ్గా ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాప్రభుత్వం ప్రజావిజయోత్సవాలను జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏడాది కాలంలో భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై భూపాలపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో 500 కోట్ల అభివృద్ధి పనులు చేశానని, దీనికి భూ పాలపల్లి నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తన్న మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఏడాది కాలంలో ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. సుమారు రూ.3 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా మని, మైలారం గుట్టపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటుకు శంకుస్థాపన చేశామన్నారు. అట్లాగే భూపాలపల్లిలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకల స్థాయికి పెంచినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని ప్రణాళిక బద్ధంగా అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, రింగ్ రోడ్డు పూర్తి చేసే విధంగా చర్యలు చేపడతామని, నియోజక వర్గ అభివృద్ధి నా లక్ష్యంగా ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ, మీకు సేవకుడిగా పని చేస్తానని అన్నా రు. ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, స్థానిక జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య పిప్పాల రాజేందర్, అప్పం కిషన్,సాంబమూర్తి, బీరుతి పృథ్వి కుమార్, తోట రంజిత్, కౌన్సిలర్లు ముంజాల రవీందర్, శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రజా ఆశీర్వాదంతో గెలిచాను.. ప్రజల శ్రేయస్సోసమే పని చేస్తున్నాను

**ప్రజాపక్షం/చిట్యాల :** ప్రజా ఆశీర్వాదంతో గెలిచాను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజల శ్రేయస్ కోసం పనిచేస్తున్నానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా ఏడాది కాలం అవుతున్న సందర్భంగా శనివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ సభకు ఎమ్మెల్యే గండ్ర సత్తన్న హాజరు కాగ, మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ భోనాలతో అధికారులు మండల ప్రజలు కార్యకర్త లు స్వాగతం పలికారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ నాయకుడిగా కాకుండా మీసేవకుడిగా పని చేస్తానని ఉద్ఘా టించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో విద్య వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అన్ని రంగాలలో ముఖ్యంగా మహిళలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యాతనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ఆర్, బీసీ చైర్మన్ కత్తి వెంకటస్వామి, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, ట్రేడింగ్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, తహశీల్దార్‌హేమ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్‌గౌడ్, కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజాపాలన

**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలు టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీ ష్ గౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ ప్రజా పాలన విజ యోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ,రాష్ట్ర ట్రేడ్ ప్రమేషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి హాజరయ్యారు. సభకు భారీగా మహిళలు,కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. సత్యనారాయణరావు మాట్లాడుతూ టేకుమట్ల మ ండలంలో తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ నూతనంగా భవన నిర్మణలకు 6కోట్లతో శంకుస్థాప నలు చేశామని పనులు జరుగుతాయన్నారు. త్వరలో 2లక్షల రుణమాఫీ, ఇల్లు లేని నీరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు కటం గూరి రాంనర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,జిల్లా ప్రధానకార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి హత్య కేసులో నిందితుడు అరెస్టు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి రాజా మోహన్ హత్యను పోలీసులు ఎట్టకేలకు చేధించారు.ఈ హత్య కేసులో నిందితుడు ములుగు జిల్లా మం గపేట మండలానికి చెందిన శ్రీనివాసరావును అరెస్ట్ చేసి అతని వద్ద నుండి బంగారు బ్రాస్లెట్, గొలుసు,మూడు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వరంగల్ ఎసిపి నందిరాం నాయక్, మట్వాడ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి మాట్లా డుతూ నగరంలోని రంగంపేటలో ఈ నెల 3న కారులో ఒక మృత దేహం ఉందన్న సమాచారంతో పోలీసులు వెళ్లి చూడగా రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి అయిన హ నుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన రాజా మోహన్‌ను నిందితుడు హత్య చేసి ఆయనపై ఉన్న బంగారు ఆబరణాలను దోచుకెళ్లినట్లు గుర్తించారు. దీని పై విచారణ చేపట్టిన పోలీసులు నిందితున్ని నాలుగు రోజులలోనే గుర్తించి అరెస్టు చేసి ఆయన వద్ద నుండి రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి నుండి దోచుకున్న ఆభరణాలను స్వాధీనం చేసినట్లు చెప్పారు. సిసి కెమె రాల పుటేజి, కాల్ లి స్టు ఆధారంగా నిందితుడిని గుర్తించినట్లు,నిందితుడు గతంలో ధబ్బు కోసం పలు వురిని బ్లాక్ మెయిల్ చేయడం, బెదిరించడం లాంటి చర్యలకు పాల్పడినట్లు వరంగల్ ఎసిపి నాయక్, మట్వాడ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

## మానసిక వికాసానికి క్రీడలు దోహదం

### జిల్లా యువజన, క్రీడల అధికారి సత్యవతి




**ప్రజాపక్షం/నర్సంపేట:** మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని జిల్లా యువజన, క్రీడల అధికారి సత్యవతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ గ్రామీణ స్థాయి క్రీడోత్సవాలు శనివారం మండలంలోని గురిజాల జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. సత్యవతి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిస్తాయన్నారు, శారీరక దారుణ్యానికి, ఆరోగ్యానికి, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, ఎస్‌జిఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి సారంగపాణి, సీఎం కప్ మండల ఇన్చార్జ్ స్వామి, పంచాయతీ సెక్రెటరీ ఎం శ్వేత, గ్రామ ప్రముఖులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బల్దియా ఎదుట నిరసన



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట గుండెపోటుతో మృతిచెందిన పిహెచ్ వర్కర్ మృతదేహంతో కుటుంబ సభ్యులు శనివారం ఆందోళన చేపట్టారు. రెండేళ్ల క్రితం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డీజిల్ కుంభకోణంలో పిహెచ్ వర్కర్ కనకం రఘును సస్పెండ్ చేశారు. కుంభకోణంలో పెద్ద స్థాయి అధికారులు చేసిన తప్పులకు కింది స్థాయి ఉద్యోగి బలయ్యాడన్నారు. ఇటీవల కోర్టు సైతం అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ ఓఅధికారి కావాలని మళ్లీ ఇబ్బంది పెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. కిందిస్థాయి ఉద్యోగులను బలి చేస్తున్నారని, ఇప్పటికైనా సదరు ఉద్యోగికి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు.

## 14న వాసిరెడ్డి భాస్కరరావు స్మారక సాహితీ పురస్కార సభ

### అరసం అధ్యక్షుడు బూర భిక్షపతి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి నిర్వహించిన ఆచార్య వాసిరెడ్డి భాస్కరరావు స్మారక్ష సాహితీ పురస్కారం నవలల పోటీకి ఆచార్య పులికొండ సుబ్బాచారి 'రేవు తిరుగబడితే నవల' ఎంపికైంది. ఈ సందర్భంగా 14న హనుమకొండలోని ప్రభుత్వ బి.ఇడి.కళాశాలలో జరిగే సభలో విజేత పులికొండ సుబ్బాచారికు రూ.5000 నగదుతో పాటు శాలువా, జ్ఞాపికను అందజేయడం జరుగుతుందని వరంగల్ జిల్లాఅరసం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భిక్షపతి, డాక్టర్ మార్క శంకరనారాయణ తెలిపారు.

## ఎంఎల్ఎపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** వెలమ కులస్తులను అసభ్య పదజాలంతో దూషించిన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎంఎల్ఏ వీర్లపెల్లి శంకర్‌పై వరంగల్ జిల్లా నల్లబెల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెలమ పరపతి సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు తెలిపారు.ఫిర్యాదు అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ వెలమ కులస్థుల సామాజిక వర్గంపై పరుష పదజాలంతో దుషిస్తూ వెలమ చెప్పలేనిభాషలో బూతుల తిడుతూ వె లమ కులస్థు లను కించ పరిచే విధంగా మాట్లాడిన ఎంఎల్ఏ శంకర్‌పై చర్య లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందినేని సంపత్‌రావు ,బచ్చు సంపత్‌రావు, దూలపెల్లి రవిందర్‌రావు ,గుజ్జ సంపత్‌రావుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి

### పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్వహించి యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నాతోడుండి సహకరించిన యువతీ యువకుల కష్ట సుఖాల్లో అండగా ఉంటానని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి, పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు, దామెర మండలాధ్యక్షుడు, నాయకులు పాల్గొన్నారు.

## తప్పు చేసినోళ్లకు జైలుశిక్ష తప్పదు

### దొంగ ఓట్లపై పల్లా చర్చకు సిద్ధమా జనగామ ప్రజాపాలన సభలో కొమ్మూరి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** తప్పు చేసినోళ్లకు జైలు శిక్ష తప్పదని, కేటీఆర్, హరీష్‌రావు ఎప్పటికైనా జైలుకు వెళ్లాల్సిందేనని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ కొమ్మూ రి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పదేండ్లలో చేయలేని పనులు ఆయన ఒక్క ఏడాదిలోనే చేసి రేవంత్ రెడ్డి చేసి చూపిందని, ఏడాదిలో అత్యధిక ఉద్యోగాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కొనియా డారు. ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జనగామ నియోజకవర్గ సభ శనివారం బస్టాండ్ చౌరస్తాలో జరిగింది. అంతకు ముందు నెహ్రూ పార్కు నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేసే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని, 100 రోజుల్లో కొన్ని హామీలు అమలు చేసి ఏడాదిలో ఇచ్చిన వాటికంటే ఎక్కువ చేసినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రెండు లక్షల రుణమాఫీ, 55వేల ఉద్యోగ అవకాశాలు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ వంటివి అమలు చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంతో ప్రజా ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుండి నేటి వరకు పేద సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు. జనగామకు మంజూరైన నిధులు, దొంగ ఓట్లపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కోఆర్డి నేటర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కష్టాల నుండి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనతో వారి కన్నీళ్లు తుడుస్తున్నాదన్నారు. మహిళల్ని కోటీశ్వరుల్ని చేస్తామంటే బిఆర్ఎస్ వాళ్లకు కోపం ఎందుకని ఆయన మండిపడ్డారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

### రూ.1కోటి20లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో రూ.20 లక్షలతో మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులకు, మాచిరెడ్డిగూడెం గ్రామంలో అంగన్ వాడీ భవన నిర్మాణ పనులకు కడియం శంకుస్థాపన చేశారు. రూ.20లక్షలతో మండలంలోని తీగారం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, రూ.18లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటుచేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు. బీజేపి, బీఆర్ఎస్ పార్టీలు గత పదేళ్లుగా తెలంగాణకు చేసిందేమి లేదని విమ ర్శించారు. అనంతరం మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి , సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కడి యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మార్కెట్ చైర్మన్ లావణ్యరెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ రాజు, మాజీ ఎంపీపీ సుదర్శన్, నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## లంచం తీసుకున్నా.. ఇచ్చినా నేరం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో 3వ తేది నుండి 9వ వరకు నిర్వహిస్తున్న అవినీతి వ్యతిరేక వారో త్సవాలను పురస్కరించుకొని అవినీతి వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కాలేజీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాస రచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పోలీస్ కమిషనర్ చేతుల శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బహుమతి ప్రదానం చేశారు. ఈ వారోత్స వాల సందర్భంగా ఏడాది అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారిపై ఫిర్యాదు చేయడంతో కోర్టు సాక్ష్యా న్ని ఇవ్వడంతో అవినీతి అధికారికి ఒక సంవత్సరం జైలు శిక్ష పడటంలో నిలిచిన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ప్రాంతానికి చెందిన బాలేం వీరభద్రంని వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రేంజ్ ఎసిబి డిఎస్‌పి సాంబయ్య, ఇన్‌స్పెక్టర్లు సొట్ల రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి...!

### విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కేంద్రంలో వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని భూపాలపల్లిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, డిఇఒ రాజేందర్, కౌన్సిలర్లుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత




స్థాయికి చేరాలని తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో, ఇష్టంగా చదవాలని, ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. శాస్త్రీయ దృక్పథమే సమాజాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకుపోగలదన అయిన పేర్కొన్నారు.ఉపాధ్యాయులు సాధించలేనిది ఏదీ లేదని, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాల ఉన్నతమైనదని తెలిపారు అన్నారు. జిల్లాను శాస్త్రీయ మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, సైన్స్ ఫేర్ లో విద్యార్థులు దేశానికి ఉపయోగపడే ఇన్నోవేషన్లు తయారు చేయాలని అన్నారు. ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు నిర్వహణ వల్ల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ఇన్నోవేషన్ అంశాలు ప్రజలకు ఉపయోగపడేలా వినియోగిస్తామని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్సు రంగాలలో రాణించాలని సూచించారు. ఇక్కడ గెలుపొందిన విజేతలను రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను వీక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, పరీక్షల నియంత్రణ అధికారి శనగరపు భద్రయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమరయ్య, పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు ముంజల రవీందర్, దాట్ల శ్రీనివాస్, బద్ది సమ్మయ్య, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసిఐ పత్తి కొనుగోళ్లలో దోపిడీ

### ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** సిసిఐ పత్తి కొనుగోళ్లలో దోపిడీని అరికట్టాలని, వాస్తవ సాగు దారుల పత్తిని భేషరత్తుగా కొనుగోలు చేయాలని, సిసిఐ కొనుగోలు కేంద్రాలలో పర్యవేక్షణ లోపాన్ని సరిచే యాలని, గ్రామాల్లో పత్తి రైతులను మోసం చేస్తున్న దళారులను శిక్షించాలని ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందంశనివారంవరంగల్ మార్కెటింగ్ ఉన్నతాధికారులైన జెడిఎం,డిడిఎం, డిఎంఒ, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిలను కలిసి సిసిఐ పత్తి కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలపై, రైతులకు జరుగుతున్న ఇబ్బందులు, నష్టాలను వివరించి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పత్తి రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ప్రకృతి వైపరీత్యాలను దాటుకొని అరకొరగా పత్తిని పండిస్తే మద్దతు ధర కల్పించి ఆదుకోవాల్సిన సిసిఐ మార్కెటింగ్ అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు.దళారులు, వ్యాపారులు, సిసిఐ అధికారులకుమ్మక్కై రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. రైతులకు జరుగుతున్న మోసాలను అరికట్టి, దోపిడీకి పాల్పడుతున్న వ్యాపారులు మధ్య దళారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.ఎఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్‌రెడ్డిహంసరెడ్డి, జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు కుసుంబ బాబూరావు, మహమ్మద్ ఇస్మాయిల్, ఎఐసిటియు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా సహా య కార్యదర్శి గోనే రామచందర్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంబరాల పేరుతో ప్రజలను ఆగమాగం చేస్తుండ్రు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**ప్రజాపక్షం/మల్హర్ :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్ని చేశా మంటూ మరోసారి సంబరాల పేరుతో ప్రజలనుఆగం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాంగా శనివారం మల్హర్ మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేవంత్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏవర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేలా 420 హామీలను తయారు చేసిన మంథని ఎమ్మెల్యే గతంలో ఐదు సార్లు మంథని ప్రజలను మోసం చేశారని, ఈసారి ఏకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మంథని ఎమ్మెల్యే తన నియోజక వర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మో సం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్ తరహాలో ప్రజల తిరుగుబాటు తప్పదని ఆయన స్పష్టం చేశారు.

## దివ్యాంగులను ప్రోత్సహించాలి

### మండల విద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి

**ప్రజాపక్షం/ వేలేరు :** దివ్యాంగులను వివక్షతో చూడకుండా ప్రోత్సహించే విధంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి అన్నారు. వేలేరు మండల కేంద్రంలోని టిజిఆర్ఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ అధ్యక్షతన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఎం చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయులు జి.రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్రశిక్షణ ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాల పంపిణీ, రవాణా భత్యం, అలవెన్స్ లను సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ తదితరులు మాట్లాడారు.

## సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని వినతి



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు వినతి పత్రం సమర్పిం చారు. గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసు కెళ్లి ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిష నర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజంమూరి గణేష్, ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రాజెక్టులను బిఆర్‌ఎస్ నిర్లక్ష్యం చేసింది



## పార్లమెంటులో బిసి బిల్లు పెట్టాలి

బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

**ప్రజాపక్షం/భువనగిరి:** పార్లమెంటులో బిసి బిల్లు పెట్టాలని, దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని, పంచాయతీరాజ్ ఎన్నికలలో బిసిలకు 42 శాతం కేటాయించాలని, దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. భువనగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆఘమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారని బిసిలకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30 సంవత్సరాలుగా పోరాడుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ దేశంలో బిసిలను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బిసిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు, బర్రెలు, పందులు, పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బిసిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జాతీయ సంఘం బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, జయంతి, రవి యాదవ్, పుట్టా వీరేష్, గుండెబోయిన సురేష్, వంశీ, జంగయ్య, బాలస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే స్వాతంత్ర్యం : సిపిఐ



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలంలోని నర్సాపురం గ్రామ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి నార్కట్పల్లి మచ్చగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వసంతోత్సవాలను మండల కేంద్రంలో గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సోషలిస్టు, కమ్యూనిస్టు భావాలను వ్యాప్తి చేసి ప్రజల్ని చైతన్య పరచి భారతదేశానికి స్వతంత్రం కొరకు పోరాటాలు నిర్వహించారని అన్నారు. అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మొట్టమొదటిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అంగీకారం తెలియజేసినదని అన్నారు. పార్టీ బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ నయీమ్, శాఖ సభ్యులు వడ్డేపల్లి లక్ష్మమ్మ, కూరెళ్ళ దేవేందర్, యాదయ్య, చందు, తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఢిల్లీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం అందచేసి కోరారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ దేశంలో అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయి కాని బీసీలకు ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖతోనైనా కులాల సాంఘీక ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. జనవరి 2025లో జరిగే జనగణనలో బీసీ కులగణన చేయాలని కోరారు. కులగణనతోనే కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుస్తాయన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఈడిగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 12 నెలల జీతాలు అందించాలి



**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ వద్ద తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులు శనివారం నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. సమగ్ర ఉద్యోగులకు 12 నెలల జీతాలు అందించాలని, పనికి తగిన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలపై బిఆర్‌ఎస్ అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించనున్నట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, రమేష్, జానిబాబు, ఇలియాస్, బాలు, గోవర్ధన్, నజీర్, మధు, జమీర్‌బాబు, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు క్రాంతి, డివిజన్ అధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి విజయ్, శ్రీరాములు, రవి, శ్రీనివాస్, జమీర్, పాండు, రాధ, యాదమ్మ, శ్రీనివాస్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫామ్ పంపిణీ

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** శ్రీ శిశు సంక్షేమ పరిధిలోని అంగన్వాడీ విద్యార్థులకు పిల్లలకు స్కూల్ యూనిఫామ్ లు ఎమ్మెల్యే విజజయుడు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు. శనివారము ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం విద్యార్థులకు పిల్లలకు యూనిఫామ్ ఇతర పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాఆహారం లోపం నివారించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు. ఆహారంతో పాటు విద్యార్థులకు యూనిఫారంలో ఆటలు వస్తువులు సెంటర్లకు ఇవ్వడం జరిగింది.అని తెలిపారు. గర్భిణీలకు కిశోర బాలికలకు బాలింతలు కూడా ప్రభుత్వం పౌష్టికాహారాన్ని ఇస్తుందని వీటిని సద్వని చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐపిడిఎస్ అధికారి సుజాత సూపర్వైజర్ ఆస్మా మాజీ ఎంపిటిసి సర్పంచులు అంగన్వాడి టీచర్లు వర్కర్స్ ఆయాలు స్థానికులు పాల్గొన్నారు.





### బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం అభినందనీయం

సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ప్రాజెక్టులను బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి ఆరోపించారు. నిర్ణీత సమయంలోపు ఎస్‌ఎల్బీసీ, డిండి లిఫ్టులను పూర్తి చేసే ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. శనివారం మునుగోడు నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు కూడా నీరును అందించే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం అభినందనీయమన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో పల్లా వెంకటరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్‌ఎల్బీసీలో రెండు టన్నెల్ ద్వారా నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం సంతోషకరమన్నారు. రెండు మూడు సంవత్సరాలలోపే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని, డిండి లిఫ్ట్ డీపీఆర్ తయారుచేసి పూర్తి చేస్తామని కూడా హామీ ఇచ్చిందని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా లబ్ది పొందే జాబితా నుండి తొలగించారని వాటిని కూడా కలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవిస్తామని తెలిపారు. డిసెంబర్ 26న సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నల్లగొండలో 50 వేల మందితో డిసెంబర్ 30న బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదని నిర్బంధాలు, జైలు అనుభవించిన వారిలో కమ్యూనిస్టులు ముందు ఉన్నారని అన్నారు. ఎలాంటి చరిత్ర లేని పార్టీ నాయకులు నేడు పోజులు కొడుతున్నారని, దేశ నిర్మాణం భూ పంపిణీలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, కమ్యూనిస్టుల పాత్ర అమోఘమైందని గుర్తు చేశారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్రను తెలియజేసేందుకు డిసెంబర్ 30 నుండి సంవత్సరం పాటు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డిలు కూడా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, అంజాచారి, కే.శ్రీనివాస్, బచ్చనగొని గాలయ్య, దుబ్బాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/డిండి :** దేవరకొండ నియోజకవర్గంలోని ఎస్‌ఎల్‌బిసి, డిండి ప్రాజెక్టు పనులు వీలైనంత త్వరగా ప్రభుత్వం పూర్తి చేసి ప్రాజెక్టుల పట్ల రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్దిని చాటాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కందుకూరు గ్రామ సిపిఐ గ్రామశాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం ఎదురు చుస్తున్న రైతు భరోసాను వానాకాలం, ఎసంగి రెండు పంటలకు ఒకేసారి ఎసంగి పెట్టుబడిగా ఇవ్వాలని అన్నారు. ఇప్పటికే రైతాంగం ఎసంగి పంటలకు శ్రీకారం చుట్టారని వీలైనంత త్వరగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో నూతన పెన్షన్‌లకు, రేషన్ కార్డులకు ఆన్‌లైన్ నమోదుకు అవకాశం కల్పించాలని, రేషన్ కార్డులేక ఒకవైపు, నూతన పెన్షన్ కోసం మరోవైపు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. రైతులకు సబ్సిడిపై ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, యంత్రాలను ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. డిసెంబర్ 30వ తేదిన నల్గొండలో నిర్వహించే సిపిఐ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు తరలించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పనిచేయాలని, పార్టీ కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దీన్, సిపిఐ డిండి మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి విజేందర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం డిండి మండల కార్యదర్శి హుస్సేన్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి శ్రీను, బాబా, జమిల్ పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో దామన్న ప్యానెల్ ఘన విజయం





**ప్రజాపక్షం/సూర్యాపేట:** యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్యానెల్ సభ్యులు ఘన విజయం సాధించారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఎలిమినేటి అభినయ్, నియోజకవర్గ అధ్యక్షుడిగా కరీంబేగ్, పట్టణ అధ్యక్షుడిగా సాయికృష్ణలు గెలుపొందారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేసిన ఎలిమినేటి అభినయ్ 6440 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి సహకరించిన రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మవతి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్‌తో పాటు మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన యువజన కాంగ్రెస్ నాయకులను వారు అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్‌సిసెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నాగుల వాసు, రమేష్, మాణిక్యం పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపాలిటీలో ‘డబ్బు’ జలగలు?

### పైసలు ఇవ్వనిదే ఫైలు కదలదు

### ఖాళీ ప్లాట్లకు కూడా ఇంటి నెంబర్లు

### సూర్యాపేట మున్సిపాలిటీ రెవెన్యూ విభాగంలో వసూళ్ళ పర్వం



> **సూర్యాపేట మున్సిపాలిటి రెవెన్యూ విభాగంలో అవినీతి అక్రమాలకు అంతే లేదు. పైసలు ఇవ్వనిదే ఈ విభాగంలోని పని చేస్తున్న కింది స్థాయి ఉద్యోగుల నుండి అధికా రుల వరకు పని చేయని పరిస్థితి. ఇది ఇలా ఉంటే ఏకంగా ఇళ్ల నిర్మాణం చేపట్టని ఖాళీ ప్లాట్లకు కూడా ఇంటి నెంబర్లు కేటాయిస్తూ వేల రూపా యలు దండుకుంటు న్నారు. ఈ అవినీతి అక్రమాల్లో మున్సిపల్ ఉన్నత స్థాయి అధికా రుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు లేకపోలేదు.**

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట మున్సిపాలిటిలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చే ప్రధాన విభాగమైన రెవెన్యూ సెక్షన్ అవినీతి అక్రమాలకు నిలయంగా మారింది. ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులు పైసలు ఇవ్వనిదే ఫైలు ముట్టుకోవడం లేదు. ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి కార్యాలయానికి వచ్చే ప్రజల నుండి ముక్కుపిండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా మ్యూటేషన్ (ఆస్తిమార్పిడి), ఇంటి నెంబర్ల కేటాయింపు, ఇంటి పన్నుల విధింపు, వసూళ్లు చేయడంలో ఇందులో పని చేస్తున్న ఉద్యోగుల పాత్ర కీలకం. ఈ విభాగంలో రెవెన్యూ ఆఫీసర్ (ఆర్‌ఓ)తో పాటు మరో ముగ్గురు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు(ఆర్ఐ)లు వీరితో కలిపి మొత్తం 12 మంది ఈ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. సూర్యాపేట పట్టణంలో 30వేలకు పైగా నివాసాలు ఉన్నాయి. ఈ విభాగంలో పనుల కోసం వచ్చే వారి నుండి పైసలు ముట్టజెప్పనిదే ఫైల్ ముట్టరన్నది అక్షర సత్యం. ఆస్తి మార్పిడికి రూ. వెయ్యి, ఇంటి నెంబర్ కేటాయింపుకు రూ. 2500, ఇంటి నెంబర్ కేటాయించిన తరువాత పన్నులు విధించేందుకు మరో రేటు కట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. భవనాల యజమానులతో ఇంటి పన్నులు లెక్కకట్టేందుకు వెళ్లే అధికారులు మీకు ఇంటి పన్ను తక్కువ వచ్చేలా చూస్తాం... మాకు ఏమీస్తారంటూ బేరసారాలు ఆడి పన్నులు నిర్ణయిస్తున్నారు. వేలల్లో తగ్గిస్తే మాకు ఇంత ఇవ్వాలి... లక్షల్లో తగ్గిస్తే మాకు అంత ఇవ్వాలి అంటూ ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి వారి జేబులు నింపుకుంటున్నారు. ఇదే విషయం గత ప్రభుత్వం భువన యాప్‌ను తీసుకవచ్చి ఏజెన్సీ సంస్థల ద్వారా సర్వే చేయిస్తే అనేక అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. కొత్తబస్టాండ్ సమీపంలో హైద్రాబాద్ విజయవాడ 65వ జాతీయ రహదారి అండర్ పాస్ సమీపంలోని ఓ వస్త్ర దుకాణ భవన యజమానికి సంబంధించిన బహుళ అంతస్తుకు ఏడాదికి కేవలం రూ. 1.50లక్షలు ఇంటి పన్ను నిర్ణయించగా అనుమానం వచ్చిన ఉన్నతాధికారులు పునఃపరిశీలించాలని ఆదేశించడంతో ఏకంగా రూ. 7.50లక్షలు ఇంటి పన్నులు లెక్క రావడం గమనార్హం. ఇలా సూర్యాపేట పట్టణంలోని బహుళ అంతస్తులు ఉన్న అనేక మంది యజమానులతో ఇలా ఒప్పందాలు చేసుకొని రెవెన్యూ విభాగం ఉద్యోగులు తక్కువ పన్నులు విధించారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా ఆసుపత్రి భవనాలు, షాపింగ్ మాల్స్, విద్యాసంస్థల భవనాలకు సాధారణ పన్నులు విధించి ఉద్యోగులు జేబులు నింపుకున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వం అనుమతులు లేని వెంచర్లలో కొనుగోలు చేసిన ఖాళీ స్థలాలకు రిజిస్ట్రేషన్‌లు నిలివేయడంతో ఇళ్లు నిర్మించుకొని ఇంటి నెంబర్ పొందితే రిజిస్ట్రేషన్ అయ్యే అవకాశాలు ఉండడంతో మున్సిపల్ రెవెన్యూ ఉద్యోగులను అనేక మంది ఆశ్రయిస్తున్నారు. దీంతో ఇంటి నిర్మాణం లేకపోయిన పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు ఇస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటి పరిధిలోని గాంధీనగర్, కుడకుడ, దురాజ్‌పల్లి, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల, జనగాం క్రాస్ రోడ్డు, అంజనాపురి, పిల్లమర్రి తదితర ప్రాంతాల్లో ఈ విభాగంలో పని చేస్తున్న అధికారులు ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించారు. ఇటీవల కుడకుడ ప్రాంతంలో ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్ కేటాయించడంతో అది వెలుగులోకి వచ్చింది. వెనువెంటనే ఆ నెంబర్‌ను రద్దు చేసి కింది స్థాయి ఉద్యోగిని ఆ విధుల నుండి తాత్కాలికంగా పక్కకు పెట్టారు. కీలకమైన అధికారిణికి కేవలం మెమో జారీ చేసి చేతులు దూలుపుకున్నారు. ఇలా చెప్పుకుంటుపోతే ఈ విభాగంలో జరిగే అవినీతి అక్రమాలకు అంతే లేదు. వీరు చేసే అక్రమ వసూళ్లలలో పై అధికారులకు కూడా వాటాలు ఉండడంతో నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి సూర్యాపేట మున్సిపాలిటిలో కొనసాగుతున్న అవినీతి పర్వంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



సంస్థాన్ నారాయణపురం మాజీ ఎంపిపి మంచికంటి జనార్ధన్ పార్థివ దేహంపై మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపిపి జనార్ధన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. సిపిఐ నాయకులు ఉజ్జినీ రత్నాకర్ రావు, కె.శ్రీనివాస్, అంజయ్యచారి, బచ్చనగొని గాలయ్య, దుబ్బాక భాస్కర్, రాములు పాల్గొన్నారు. -ప్రజాపక్షం/చౌటుప్పల్

## దేశంలో సిపిఐది ఘనమైన చరిత్ర

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు





**ప్రజాపక్షం/తుంగతుర్తి:** భారతదేశంలో సిపిఐకి ఘనమైన చరిత్ర ఉందని పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల కౌన్సిలల్ సమావేశాన్ని రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామంలో అగ్రభాగాన నిలబడి జైలు జీవితాలు అనుభవించి ప్రాణత్యాగాలు చేసిన పార్టీ సిపిఐదని కొనియాడారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఘతన పార్టీదన్నారు. ఈనెల 26కు పార్టీ ఆవిర్భావించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ ఉమ్మడి జిల్లా భారీ బహిరంగ సభ వేడుకలకు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నేడు మతోన్మాదులు, విచ్చినకార శక్తుల భారీనుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరం యువతపై ఉందని గుర్తు చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జీ, జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లంల యాదగిరి, మండల కార్యదర్శి పాల్వాయి పున్నయ్య, మణికంఠ, వసంత పాల్గొన్నారు.

## విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు



**ప్రజాపక్షం/యాదాద్రి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన యేడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సంగీత నాటక చైర్మన్ అలేఖ్య పుంజల బృందం చే కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పైన సంగీత, నాటక అకాడమీ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, బృందం అన్ని జిల్లాలో పర్యటించడం జరిగిందని ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రేపు సాయంత్రం 6 గంటలకు ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందం ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు,పెద్దలు, మీడియా ప్రతినిధులు, అందరు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్‌ఎస్ కంపెనీ కాలుష్యంపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/ఎర్రవల్లి :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎస్ఎన్ఎస్ కంపెనీపై చర్యలు శేకుపల్లి, కొండేరు, జింకలపల్లి, శేకుపల్లి, దువాసిపల్లి, వీరాపురం, పూటన్ దొడ్డి, మునగాల, గ్రామాల నుంచి దాదాపు 200 మంది ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు కలిసి ఎర్రవల్లి మండలం తహసీల్దార్ నరేష్ లిఖితపూర్వకంగా పిర్యాదుచేయడం జరిగింది. తాగేనీటిని, పంటపొలాలను, పీల్చే గాలిని విషపూరితం చేస్తూ జనం శవాలపై సొమ్ములు ఏరుకుంటున్న కంపెనీపై కఠిన చర్య లు తీసుకోవాలని వారు పిర్యాదులో పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని, నదీజలాల కాలుష్య నియంత్రణ చట్టాన్ని యధేచ్ఛగా కాలరాస్తున్న ఎస్ఎన్ఎస్ కంపెనీని శాశ్వతంగా మూసివేయాలి వారు కోరారు. శేకుపల్లి మాజీ సర్పంచ్ జి.రవీందర్ రెడ్డి, ఇటిక్యాల మండలం మాజీ ఎంపీపీ భర్త జి. శ్రీధర్ రెడ్డి, బిమేశ్వర్ రెడ్డి, కొం డేరు మాజీ సర్పంచ్ వీరన్న, ఎంపీటీసీ భర్త వీర న్న, సుధాకర్ రెడ్డి, బండి గోవింద్, కాంత రెడ్డి, సంజీవ్ నాయుడు, రవి, ఉప్పరివెంకటన్న, మదిలేటి, కషాపోగు బీచుపల్లి, కుమార్ పాల్గొన్నారు.

## అలంపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి కి స్వాగతం పలికి ప్రజా సమస్యలపై వివరంగా వివరిస్తున్న జోగుల రవి కాంగ్రెస్ అధికారంలోని రావడం సంవత్సరం పూర్తవుతున్న శుభ సందర్భంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులను చూడలేక ఇంత అభివృద్ధి మా ప్రభుత్వంలో కాలేదు అని ఇఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై దుమ్మెత్తి పోవడం సరికాదన్నారు మండిపడ్డారు. అలంపూర్ నియోజకవర్గంలో ఇంతకుముందు అభివృద్ధి జరి గింది. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. అందుకుగాను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సానుకూలంగా స్పందించి అలంపూర్ నియోజకవర్గం కానీ ఎర్రవల్లి మండల ఆయా పంచాయతీ పరిధిలోని గాని అభివృద్ధి పనులు జరిగేల చూస్తానని హామీ ఇచ్చారు. అలంపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ రవి, ఉమాపతి నాయుడు, పెద్ద లక్ష్మన్న పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన బల్మూరి వెంకట్



**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ని ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ చెట్టే భార్గవ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు స్వామి రెడ్డి, యూత్ నాయకులు కాంగ్రెస్ నాయకులు రాధకిషన్, తదితర నాయకులు సన్మానించారు.

## తక్షణం కొనుగోళ్లు చేపట్టాలి

ఎఐకెఎంఎస్ డిమాండ్



**ప్రజాపక్షం/అంతర్గాం :** ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో తేమ పేరిట జాప్యం చేయకుండా తక్షణం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని అఖిల భారత రైతుకూలీ సంఘం(ఎఐకెఎంఎస్) జిల్లా అధ్యక్షుడు మెరుగు చంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం ఎఐకెఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్గాం, గోయల్‌వాడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాయకులు సందర్శించారు. గత వారం రోజులుగా ధాన్యాన్ని అరబెట్టిన రైతులు అకాల వర్షాలు ఎక్కడ కురుస్తాయోనని ఆందోళనకు గురవుతున్నారని, కొన్నిచోట్ల ఇప్పటికే వర్షాలు పడి ధాన్యం తడిచాయని, ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు చేస్తారని కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడ్తున్నారన్నారు. రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా జాప్యం చేస్తూ, తేమ శాతం ఎక్కువగా ఉందంటూ కొనుగోళ్లు చేపట్టకపోవడం సరైందికాదన్నారు. వర్షాలకు ధాన్యం పూర్తిగా తడవక ముందే వెంటనే నిబంధనలు సడలించి కొనుగోళ్లు చేపట్టాలని, దొడ్డు రకం ధాన్యానికి రూ.500 బోనస్ కలిపి ఇవ్వాలన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరి మల్లేష్, నాయకులు తమ్మనవేని రాజకొమురయ్య, బి.ఆనంద్, రవికుమార్, రైతులు రాజయ్య, మహిపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను అణిచివేతకు గురిచేస్తే ఉపేక్షించేది లేదు



**ప్రజాపక్షం/జగిత్యాల :** మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.రవిచంద్రన్, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మున్సిపల్ కార్మికుల సమావేశం జగిత్యాలలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి. మున్సిపల్ స్టాఫ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.రవిచంద్రన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డిలుహాజరై కార్మికుల ఉద్దేశించి ప్రసంగిస్తూ జగిత్యాల మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులను అధికారులు శ్రమద్రోపిడికి గురి చేస్తున్నారని. కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని, కార్మికులందరినీ క్యాటగిరీల వారీగా గుర్తించి వేతనాలు అమలు చేయాలన్నారు. శానిటరీ విభాగంలో పనిచేస్తున్నటువంటి అధికారులు కార్మికులను వేధింపు ఆపాలని లేనిపక్షంలో తీవ్ర ఆందోళన చేయవలసి వస్తుందని అధికారులు అన్నారు.

## పోషక విలువలు తెలిపేందుకు వినూత్న మార్కెట్



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** మానవ శరీరానికి పోషక విలువలు తెలిపేందుకు వినూత్న కూరగాయలు మార్కెట్ విద్యార్థులచే ఏర్పాటు చేశామని సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్ డాక్టర్ ఫాతిమారెడ్డి అన్నారు. కొత్తపెల్లి మండలంలోని రేకుర్తి, కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ వినోద్ బ్లాక్‌లో శనివారం చిన్నారులకు ఫలాలు, కూరగాయల ప్రాముఖ్యతను తెలపడానికి మార్కెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాలైన ఫలాలు, కూరగాయల తీసుకుచ్చి వాటిని విక్రయించే విధంగా వేషధారణలతో కూరగాయల మార్కెట్ నిర్వహించారు. తద్వారా విద్యార్థులకు జీవన శైలిలో ముఖ్యమైన మార్కెట్ తాజా, పోషక పదార్థాలతో నిండిన పండ్లు, కూరగాయలు అందుబాటులో ఉంటాయని, రైతులు తమ పండ్లను, కూరగాయలను ప్రత్యక్షంగా విక్రయించడంతో వినియోగదారులకు నాణ్యత గల ఉత్పత్తులు తక్కువ ధరలకు లభిస్తాయనే విషయం విధ్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ డా.ఫి.ఫాతిమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు భిన్నమైన జీవనశైలికి కావాల్సిన కార్యక్రలాపాలు చాలా అవసరమని , ఇందులో బాగంగా విధ్యార్థులు ఫలాలు, కూరగాయల మార్కెట్ గురించి ప్రత్యక్షంగా తెలిసిందని, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయాలని అలవాట్లు చిన్నతనం నుంచి నేర్పుతున్నట్లు తెలిపారు.

## రైస్‌మిల్ సీజ్ చేసిన అధికారులు



**ప్రజాపక్షం / చందుర్తి :** మండలం లోని ఎన్గల్ గ్రామంలో గల ఎస్ఆర్ఆర్ రైస్‌మిల్‌ను శనివారం సివిల్ సప్లై అధికారులు సీజ్ చేశారు. హుజూరాబాద్ నుండి మండలంలోని ఎన్గల్ గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర రైస్‌మిల్ కు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో శనివారం ఉదయం 6 గంటలకు దాదాపు 70 క్వింటాళ్ళ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పజెప్పగా రైస్‌మిల్‌ను సీజ్, నిందితులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి అన్నారు. వీరితో డిటిసిఎస్ రవీందర్ చారి,నవీన్‌లు ఉన్నారు.

## అకాల వర్షం ధాటికి తడిసిన ధాన్యం



**ప్రజాపక్షం/ముత్తారం :** అకాల వర్షానికి వరి ధాన్యం పాక్షికం గా తడిసిపోయింది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట, లక్కారం గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో శనివారం నాలుగున్నర గంటలకు కురిసిన అకాల వర్షానికి ప్రభు త్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకోవడానికి అరబోసిన వరి ధాన్యం తడిసిపోయింది. దీం తో రైతులు కన్నీరుమున్నీరైయ్యారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి మాయదారి వర్షం వల్ల ధాన్యం తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే మండలంలో గత పది రోజుల నుండి అప్పుడప్పుడు అకాల వర్షాలు కురుస్తుండడంతో.. రైతులు ఆగమవుతున్నారు. కష్టించి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే వాతావరణం మే ఘావృతమై చల్లటి గాలులు వీస్తుండడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ధాన్యం రాశుల మీద టా ర్పాలిన కప్పిన,గాలి వస్తే ఎక్కడ లేచిపోతాయో, ధాన్యం ఎక్కడ తడిచిపోతుందోనన్న భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. మాచర్ల వచ్చిన ధాన్యం అకాల వర్షానికి స్వల్పంగా తడవడంతో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక

బిసి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల అమలుపై వివిధ సంఘాల నుంచి వచ్చిన వినతులను అన్ని కోణాల్లో పరిశీలించి ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని బిసి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి భూసాని వెంకటేశ్వర్ రావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాషాపై రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు, ప్రజల నుంచి ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా అభ్యర్థనలు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన బిసి డెడికేటెడ్ కమిషన్ శనివారం కరీంనగర్ వచ్చింది. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో కమిషన్ సెక్రటరీ బి.సైదులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధుల నుంచి 25 విజ్ఞప్తులు స్వీకరించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్‌డిఓ మహేశ్వర్, జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాష్ ఉన్నారు. విశ్వబ్రాహ్మణులు, కుమ్మరి శాలివాహన సంఘం, బిసిల్లో ఉన్న ముస్లిం మైనార్టీలు, రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం ఫకీర్, ముదిరాజ్, తెనుగు ముదిరాజ్, ముస్లింలలో అంతర్భాగమైన దూదేకుల సంఘం, రజక సంఘం, గౌడసంఘం, యాదవ సంఘం, బిసి యువజన సంఘం, కురుమ తదితర సంఘాల ప్రతినిధులు, నాయకులు కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రాలు సమర్పించారు. రాజకీయంగా వెనుకబడి ఉన్నామని, ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరారు. బిసి ముస్లింలకు సైతం 12 శాతం రిజర్వేష్లు వర్తింపజేయాలని ఎంఐఎం నాయకులు వినతి పత్రం అందించారు. తమలో ఉన్న ఐదు కులాలను ఒకటిగానే పరిగణించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కోటాతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, దీన్ని రద్దు చేయాలని పలు బిసి సంఘాలు కోరాయి. అనంతరం కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు ఎలా ఉండాలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటికే కమిషన్ 9 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి ప్రజలు, పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించించిందన్నారు. బిసిలు ఏ విధంగా ఉన్నారు? వారి రాజకీయ స్థితిగతులపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బిసిల్లో కొందరికే రిజర్వేషన్లు అందుతున్నాయని, బిసిలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కొన్ని సంఘాల వారు తమ దృష్టికి తీసుకొచ్చారని వివరించారు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరినట్లు తెలిపారు. ఇంటింటి సర్వే వివరాలు వచ్చిన తర్వాత ప్రభుత్వానికి తుది నివేదిక అందిస్తామని చైర్మ న్ పేర్కొన్నారు. అంతకుముందు ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌజ్ వద్ద కమిషన్ చైర్మన్, సభ్యులకు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్‌డిఓ మహేశ్వర్, బిసి సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాష్ స్వాగతం పలికారు.

## ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి నాట్లు వేసే సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్ వాహనాల ను రోడ్లపై క్రేజ్ వీల్స్‌తో నడుపడం వల్ల రోడ్లు నష్టానికి గురవుతున్నాయని , రోడ్లపై క్రేజ్ వీల్స్‌తో ట్రాక్టర్ నడపడం మొదటిసారి గమనిస్తే 1000 రూపాయల జరిమానా, రెండవసారి గమనిస్తే వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, క్రేజ్ వీల్స్‌తో ట్రాక్టర్ రోడ్లపై నడుపవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**అకాల వర్షాల దృష్ట్యా రానున్న మూడు రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలి**

రానున్న మూడు రోజుల పాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతుల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష అన్నారు. వాతావరణం శాఖ అందించే సమాచారం మేరకు మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతుల అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా రైతులు తార్ఫాలిన్ కవర్లు ఉపయోగించుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లుల యజమానులు మిల్లులకు తరలించాలని, ఎక్కడ కూడా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల కారణంగా రైతుల నష్టపోకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## నూతన పిహెచ్‌సి భవనం ప్రారంభం



**ప్రజాపక్షం / చందుర్తి :** చందుర్తి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పిహెచ్‌సి భవనాన్ని శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.పేద ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడతూ అప్పుల పాలవ్వకూడదని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గతంలోనే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.2 లక్షలతో 800 రకాల జబ్బులకు ఉచిత వైద్య చికిత్సలు అందించగా ప్రస్తుత ప్రభుత్వం దానిని రూ.10 లక్షలకు పెంచి 1100 రకాల జబ్బులకు ఉచిత వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రూ.860 కోట్ల సిఎంఆర్ఎఫ్ నిధులు,7100 నర్సు పోస్టులు,11 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఇలా దాదాపు 55 వేల ఉద్యోగాల కల్పన చేసిందన్నారు. దశల వారిగా నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఇచ్చిన వినతి పత్రం పై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,వైద్య శాఖ సిబ్బంది,కాంగ్రెస్ శ్రేణులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల మల్లేష్ సేవలు చిరస్మరణీయం

రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** స్వర్గీయ ఎన్. బాల మల్లేష్ యాదవ్‌కు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.కొమ్ము అశోక్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్‌లు ఘన నివాళులర్పించారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షతన సంఘం రాష్ట్ర నాయకుడు ఎస్. బాలమల్లేష్ యాదవ్ సంతాప సభ ఏర్పాటు చేసి ఘన నివాళులర్పించారు. బాలమల్లేష్ తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘంలో రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ అనేక సేవలు చేశారని, ఆయన మరణం సంఘానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.యాదవుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాల్లో ముందుండి నడిచిన వ్యక్తి అని తెలిపారు. జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు సరైన వాటా రావాలని ఉద్యమాలకు ముందుండి నడిపించిన వ్యక్తి అని కొనియాడారు. అన్ని రాజకీయ పార్టీల్లోని బిసిలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సమావేశాలు ఏర్పాటు చేసి అనేక పోరాటాలు చేశారన్నారు. బాల మల్లేష్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు సందనవేణి ప్రసాద్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జంగం కొమురయ్య యాదవ్, మండలాధ్యక్షులు రాజు యాదవ్, దానవేని రమేష్ యాదవ్, రాజు యాదవ్, ఐలయ్య యాదవ్, బి.పరశురాములు యాదవ్, రాములు యాదవ్, రాజన్న యాదవ్, గనివేని రాములు యాదవ్, వెంకటేష్, జంగ శంకర్ యాదవ్, కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

15 రోజుల్లో సర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరుగాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శనివారం జిల్లా కలెక్టట్ సమావేశ మందిరంలో ఎంపిడిఒలు, ఎంపిఒలు,మున్సిపల్ కమిషనర్లతో ఇందిరమ్మ ఇళ్ల మోబైల్ యాప్ నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలనే ఉద్ధేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్ రూపోందించిందన్నారు. ఇదివరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల ఆదారంగా జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డులోని ఇందిరమ్మ ఇళ్లకొరకు అర్హులైన లబ్దిదారుల వివరాలు మోబైల్ యాప్ ద్వార సర్వేయర్లు మోబైల్ యాప్ నమోదు చేస్తారన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా ఎటువంటి పొరపాట్లకు అస్కారం లేకుండ వివరాల నమోదు జరుగాలన్నారు. ఇంటి స్థలం ఉన్న మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు పరిశీలించుకొని అవి సరైనవని ధృవికరీంచుకున్న తర్వాతే యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈసమావేశం ద్వారా అధికారులు సందేహాలు నివృత్తి చేసుకొని, గ్రామ, వార్డుల వారిగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఏర్పాటు చేసుకొని సర్వే ప్రక్రియను ప్రారంభిం చి 15 రోజుల్లో పూర్తి చేసేలా కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకి దేవి, జడ్‌పి సిఇ ఒ రమేశ్, డబుల్ బెడ్‌రూం నోడల్ అధికారి శ్యాంప్రసాద్ తదితరుల పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో హామీలన్నీ నెరవేరుస్తున్నాం

హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** ప్రజాపాలన ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు శనివారం చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బస్టాండ్ చౌరస్తాలో బాణా సంచా పేల్చి మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరడ్డి మాట్లాడుతూ ఏడాది ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2లక్షల రైతు రుణమాఫీ, అత్యధిక వరి ఉత్పత్తి, సన్నాలకు బోనస్, ఫ్రీ కరెంటు, భారతదేశంలో తొలిసారి 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు, శక్తి క్యాంటీన్లు, నైపుణ్య వర్సిటీ సౌతిలో అతిపెద్ద స్పోర్ట్స్ వర్సిటీకి శ్రీకారం, మహిళలకు ఉచిత బస్సు రూ.500 వంట గ్యాస్ సిలిండర్, జీరో బిల్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి అభివృద్ధి పథకంలో పయనిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌కు గుర్తింపు వచ్చేలా అభివృద్ధి పరుస్తున్నాడని వివరించారు. ఎన్నికల హామీల్లో భాగంగా గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి రూ.431 కోట్లు, రెండు అగ్రికల్చర్ గోడౌన్‌కు కోటి 20 లక్షలను మంజూరు చేశాడని, యువత ఉపాధి కల్పన కోసం ఉద్యోగమేలా నిర్వహించి అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిది ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అందె పరశురాములు, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు అందె పర్శరాములు, మండల యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు బోయిని వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుత్బుద్దీన్, బొడిగ పరశురాములు, గ్రామ శాఖల అధ్యక్షులు వంగ కనకయ్య, పూదరి వేణుగోపాల్, లక్ష్మ ణ్, తదితరులుపాల్గొన్నారు.

## మోడల్ స్టేట్‌గా తీర్చిదిద్దేందుకు రేవంత్ సర్కార్ కృషి

సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికి మోడల్‌గా తీర్చిదిద్దేందుకు సిఎం కంకణ బద్దులై పనిచేస్తున్నారని సిద్దిపేట నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. అందరి మనస్సులో ధైర్యాన్ని నింపి పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని.. ప్రజల ఆశీర్వాదంతో సిఎం పదవిని అలంకరించి ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. శనివారం సిద్దిపేట జిల్లా నారాయణరావు పేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు హామీనిచ్చినట్లుగా ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు రెండు లక్షల రుణమాఫీ చేస్తే మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్ రావులు బురద జల్లుతున్నారని విమర్శించారు. అర్హులైన ప్రతి రైతుకు తప్పకుండ రుణమాఫీ వర్తింప చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుపై వేల కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియో గం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీని పూర్తి స్థాయిలో అమలు చేస్తుందన్నారు. సిద్దిపేట నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరైనాయని ఇందిరకమ్మ కమిటీలు పారదర్శకంగా సర్వే చేపట్టి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. పిసిసి నేత, ప్రజాపాలన కోఆర్డీనేటర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వేవయే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నా యకులు రామచంద్రం, ముద్దం లక్ష్మి , కరుణాకర్, బాబేష్, డిసిసి కార్యదర్శి రాజ్‌వీర్, కలిమోద్దీ న్, బొమ్మల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కన్నీటిమయం.. విప్లవ ఉద్యమాల ఖిల్లా రాణాపూర్..

నింగికేగిన మావోయిస్టు కామ్రేడ్ మధుకు లాల్‌సలాం...

స్వగ్రామంలో అంత్యక్రియలు.. కడసారి చూపుకు తరలిన జనం





**ప్రజాపక్షం/పాలకుర్తి :** మావోయిస్టు ఉద్యమానికి ఊపిరి అందించిన ఆ గ్రామం ఒక్కసారిగా కన్నీటిమయమైంది. విప్లవ ఉద్యమాల ఖిల్లా నుంచి మరో ఎర్ర నక్షత్రం రాలిపోయింది. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్‌లో మావోయిస్టు కామ్రేడ్ ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు అంత్యక్రియలు శనివారం ఉదయం జరిగాయి. లాల్‌సలాం అంటూ జనం మధుకు వీడ్కోలు పలికారు. అంత్యక్రియల్లో ప్రజా సంఘాలు, పౌరహక్కుల సంఘాల నాయకులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. గ్రామంలోని మధు ఇంటి నుంచి ఊరేగింపు చేపట్టారు. ముప్పై ఏళ్ల క్రితం గ్రామాన్ని వదిలి పెట్టి, విప్లవ ఉద్యమం బాట పట్టి, దొరల అరాచకా లు, పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటా లు చేసి, పీడిత ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన మధుకు రాణాపూర్‌తోపాటు సమీప గ్రామాల ప్రజలు, కుటుంబసభ్యులు, మిత్రులు, బంధువులు, ప్రజా, పౌరహక్కుల సంఘాల నాయకులు జోహార్ కామ్రేడ్ మధు అమర్ రహే.. అంటూ నివాళులర్పించారు. కాగా, ఏటూరునాగారంలో ఈనెల 1న జరిగిన ఎన్‌కౌంటర్‌లో రాణాపూర్‌కు చెందిన సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఏటూరునాగారం మహదేవ్‌పూర్ కార్యదర్శి ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు, అలియాస్ కమలాకర్‌తోపాటు మరో ఏడుగురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని, మృతదేహం చూ సేందుకు అనుమతి ఇవ్వడంలేదంటూ మంచిర్యా ల జిల్లా బెల్లంపల్లికి చెందిన మధు భార్య కాలువల ఐలమ్మ(మీనా) కోర్టును ఆశ్రయించడంతో రీపోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఫ్రీజర్‌లో భద్రపరిచేలా ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు మధు మృతదేహాన్ని శుక్రవారం సాయంత్రం అతడి స్వగ్రామంలోని రాణాపూర్‌లో కుటుంబసభ్యులు, బంధువులకు అప్పగించారు.

# 12న సింగరేణి కార్మికుల ఖాతాల్లో లాభాల వాటా సొమ్ము

## సిఎండి ఎన్.బలరామ్ వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్: సింగరేణి సంస్థలో 2023 24 ఆర్థిక సంవత్సరంలో, ఏప్రిల్ 1, 2024 నుంచి సెప్టెంబరు 30, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన అధికారులు, కార్మికులకు సంబంధించిన లాభాల వాటా సొమ్మును విడుదల చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు సంస్థ సిఎండి ఎన్.బలరామ్ తెలిపారు. ఈనెల 12న వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిటైర్ అయిన 2035 మంది కార్మికులకు లాభాల వాటా కింద మొత్తం 33 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 12న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆర్థిక , సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.


















Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com